ప్రజాశక్తి

గురువారం 25 డిసెంబర్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

గడువు మూడు నెలలే !

- మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ ప్రాజెక్టు విలువ రూ. 321.99 కోట్లు
- 57 నెలల్లో పూర్తయిన నిర్మాణ పనుల విలువ రూ. 230.19 కోట్లు
- చెల్లించిన బిల్లులు రూ.189 కోట్లు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు చేపట్టిన మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ ప్రాజెక్టు పూర్తికి రెండోసారి నిర్ధేశించిన గడువు ముగింపు దశకు చేరుకుంది. 2026 మార్చి నెలాఖరుకు ముగియనుంది. జిఎస్‌టి పన్నులు మినహాయించి మొత్తం రూ.321.99 కోట్ల విలువైన ప్రాజెక్టు పనులు ప్రారంభించిన తర్వాత 57 నెలల కాలంలో కాంట్రాక్టు సంస్థ 230.19 కోట్లు విలువైన పనులు మాత్రమే చేసింది. మూడు నెల వ్యవధిలో మరో రూ.91.86 కోట్ల విలువైన పనులు చేయాల్సి ఉంది.

6600 మందికి ఉపాధి

550 మోటర్, మెకానికల్ బోట్లు సముద్రం వేటకు వెళ్లి వచ్చేందుకు అనువుగా మచిలీపట్నం గిలకలదిండి వద్ద 58 ఎకరాల్లో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి కాంట్రాక్టు సంస్థ 2021 మార్చి 18న ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. 23,500 మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తుల వార్షిక వేట సామర్ధ్యం విలువ రూ. 20,860 లక్షలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. దీని ద్వారా 200 రోజుల వేట సీజన్‌లో 1800 మంది మత్స్యకార కుటుంబాల్లోని 6,600 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. దీనిలో భాగంగానే ఫిషింగ్ హార్బర్ ఛానల్‌లో సముద్రపు మట్టిపూడిక పడకుండా (మిగతా 2లో)

మాట్లాడుతున్న రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వైస్ చైర్మన్ ఢిల్లీరావు

వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలి

రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వైస్ చైర్మన్ ఢిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ

వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటంతో పాటు డిజిటల్ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో బుధవారం రాష్ట్రస్థాయి వేడుకలను 'డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్ధ సత్వర పరిష్కారం' అనే థీమ్‌తో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీరావు మాట్లాడుతూ ప్రశ్నించేతత్వాన్ని ప్రతి వినియోగదారుడు కలిగి ఉండాలన్నారు. వినియోగదారుల కోర్టుల తీర్పులు వేగంగా, సమర్ధవంతంగా వెలువడటంలో డిజిటల్ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. పెరుగుతున్న సాంకేతికతతో పాటు వినియోగదారులకు ఇబ్బందులు కూడా ఏర్పడుతున్నాయన్నారు. 1986 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టానికి, 2019 నాటి వినియోగదారుల హక్కుల రక్షణ చట్టానికి మధ్య ఉన్న వ్యత్యాసాలను వివరించారు. ముఖ్యంగా ఈ-కామర్స్ ఆన్‌లైన్, సైబర్ మోసాల నేపథ్యంలో వినియోగదారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. గతంలో ఎక్కడైతే వస్తువు కొనుగోలు చేస్తామో ఆ కోర్టులోనే కేసు వేయాల్సి ఉండేదని ప్రస్తుత కొత్త చట్టం ప్రకారం, వినియోగదారుడు ఎక్కడ నివసిస్తుంటే అక్కడి నుండే ఆన్‌లైన్‌లో కేసు ఫైల్ చేసుకునే సౌకర్యం ఏర్పడిందన్నారు. కోర్టు విచారణలకు స్వయంగా హాజరు కావాల్సిన అవసరం లేకుండా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు కావచ్చునన్నారు. పౌర సరఫరాల సంస్థ సంచాలకులు ఆర్.గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బంగారు దుకాణాల్లో ఒక మిల్లీగ్రామ్ స్కేల్ (మిగతా 2లో)

మా బాధలు పట్టవా !

- కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఆవేదన
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- కంటి తుడుపు చర్యగా సహాయక చర్యలు

ప్రజాశక్తి-ఎ.కొండూరు

రాష్ట్రంలో కిడ్నీ వ్యాధులకు పుట్టినిల్లుగా చెప్పబడే ఉద్దానాన్ని మించి ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలంలో అధిక శాతంగా ఉన్న గిరిజనులను కిడ్నీ వ్యాధులు ఏళ్ల తరబడి పట్టిపీడిస్తున్నాయి. పలువురు బాధితులు మృత్యువుతో పోరాడుతున్నా పాలకులు, అధికారులు పట్టించుకోక పోగా సారా తాగడం వల్ల, ఉడకని మాంసం తినడం వల్ల కిడ్నీ వ్యాధులు వస్తున్నాయని బహిరంగంగా చెప్పడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గడిచిన 30 ఏళ్లుగా ఎ.కొండూరు మండలంలోని గిరిజనులు కిడ్నీ రోగాల వల్ల ఇప్పటివరకు ఎంతమంది చనిపోయారో అనే విషయం కూడా ప్రభుత్వం వద్ద సమాచారం లేకపోవడం గమనార్హం. ఇప్పటికే ఒక తరం వారు సమూలంగా మృత్యువాత పడగా రెండో తరానికి చెందిన వందలాది మంది ఈ వ్యాధితో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ తమకు ఉన్న కొద్దిపాటి ఎకరం, రెండెకరాల వ్యవసాయ భూములను అమ్ముకుని వైద్యం చేయించుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. కిడ్నీ రోగులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం కంటి తుడుపు చర్యలతోనే సరిపెడుతుంది. డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, అరకొర కృష్ణా జలాలు సరఫరా, రూ. 10 వేలు పెన్షన్ కాకుండా సమస్య శాశ్వత నివారణకు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఈ క్రమంలో కిడ్నీ బాధితులను (మిగతా 2లో)

విజయవాడలోని చర్చిలు క్రిస్మస్ శోభను సంతరించుకున్నాయి. రంగుల విద్యుద్దీపాలు, క్రీస్తు పుట్టుకపై ఏర్పాటు చేసిన నమూనాలు ఆకట్టుకుంటున్నాయి.

పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు

- కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-అవనిగడ్డ: పదో తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. బుధవారం పురిటిగడ్డ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు

తేనె చినుకులు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ బాలాజీ

మండలాల ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్ణాటకలో తాను టెన్త్ పరీక్షల్లో మొదటి స్థానం సాధించేందుకు అనుసరించిన విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు నిద్రాహారాలు మాని చదవడం కాదని, మెదడుకు, శరీరానికి రోజుకు తగిన విశ్రాంతినిచ్చి చదివితే గుర్తుండిపోయేలా చదివే శక్తి లభిస్తుందని అన్నారు. చదివే ముందు ఐదు నిమిషాలు ప్రణాయామం, చదివిన తర్వాత మననం చేసుకోవడం ముఖ్యమన్నారు. ఉత్తమ ఫలితాల కోసం గ్రూప్ స్టడీ ప్రముఖమన్నారు. విద్యార్థులు తమకు పట్టు ఉన్న సబ్జెక్టు గురించి ఆ సబ్జెక్టులో బలహీనంగా ఉన్న విద్యార్థికి వివరించే ప్రయత్నం చేస్తే ఇద్దరికీ పాఠం బాగా గుర్తుంటుందన్నారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమలోని భయాన్ని పూర్తిగా విడనాడి పట్టుదల, క్రమశిక్షణతో చదివి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ సందర్భంగా పురిటిగడ్డ హైస్కూల్ ప్లస్ తెలుగు అధ్యాపకురాలు ఓలేటి ఉమా సరస్వతి హైస్కూల్ విద్యార్థులు రచించిన కవితలతో ముద్రించిన తేనె చినుకులు పుస్తకాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, డీఈవో ఆవిష్కరించారు. (మిగతా 2లో)

నెల్లూరు రవీంద్రభారతిలో సెమీక్రిస్మస్

విజయవాడ: విద్యార్థుల్లో కుల, మత, ప్రాంతీయ బేధాలకు అతీతంగా సమైక్యతా భావాన్ని నిరంతరం పెంపొందిస్తున్నామని నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్ ప్రిన్సిపాల్ యడవల్లి రాధ అన్నారు. విజయవాడ సత్యనారాయణపురంలోని నెల్లూరు రవీంద్రభారతి

పాఠశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. యడవల్లి రాధ మాట్లాడుతూ ప్రేమ, శాంతి, త్యాగానికి ప్రతిరూపం యేసుక్రీస్తు అని గుర్తుచేశారు. సమాజంలోని ప్రజలంతా సోదరభావంతో, సమైక్యతాభావంతో ఉండాలని ఆయన నిరంతరం ఆకాంక్షించారన్నారు. ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే శాశ్వత విలువల్ని అందించిన ఏసుప్రభు సందేశం ఎప్పటికీ మార్గనిర్దేశమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి.

మొదటిపేజీ తరువాయి

గడువు మూడు నెలలే !

ఉత్తర, దక్షిణ బ్రేక్ వాటర్‌ల నిర్మాణ వ్యయం 138.23 కోట్లు, డ్రెడ్జింగ్ అండ్ రిక్లమేషన్ 71.67 కోట్లు, నావిగేషన్ ఎయిడ్స్ రూ.1.89 కోట్లు, క్వే 24.25 కోట్లు, ఆన్‌షోర్ సదుపాయాలు 64.59 కోట్లు, పరికరాలు, పాత భవనాల పునరుద్ధరణ రూ.9.35 కోట్లు, మొత్తం రూ.321 కోట్ల 99 లక్షలతో ప్రాజెక్టు నిర్మించాల్సి ఉంది. క్షేత్రస్తాయిలో 71.79 శాతం పనులు పూర్తయ్యాయి. చేసిన పనుల్లో 69 శాతం రూ.189 కోట్ల బిల్లులు కాంట్రాక్టు సంస్థకు ప్రభుత్వం విడుదల చేసింది. డ్రెడ్జింగ్ పనుల్లో భాగంగా 21.55 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించాల్సి ఉండగా 18.28 లక్షల క్యూబిక్ మీటర్లు కాంట్రాక్టు సంస్థ తొలగించింది. నీటిలో నిర్మాణాలకు 4.49 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని (రీక్లమేషన్) వేయాల్సి ఉండగా 2.59 లక్షల క్యూబిక్ మీటర్లను కాంట్రాక్టు సంస్ద పూర్తి చేసింది. చేపల నిల్వ వేలం హాలు, ట్యూనా ఫిష్ నిల్వ ప్యాకింగ్ హాలు, ఫిషర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్, ఫిషర్మెన్ గెస్టు హౌస్ 4 బ్లాక్స్, నెట్ మెండింగ్ షెడ్స్ 2 బ్లాక్‌లు, మత్స్యకారులకు విశ్రాంతి షెడ్‌లు 2 బ్లాక్స్, పడవల రిపేరు షాపు, సెక్యూరిటీ గార్డ్ హౌస్, ఫిస్ డ్రయింగ్ యార్డు, నెట్ డ్రయింగ్ యార్డ్, వ్యర్థాల సేకరణ షెడ్, పంప్ హౌస్, వాణిజ్య సుముదాయం, హార్బర్ మేనేజ్‌మెంట్ ఆఫీస్, ఐస్ ప్లాంట్, కోల్డ్ స్టోరేజ్, పబ్లిక్ టాయిలెట్స్ 3 బ్లాక్‌లు, రెస్టారెంట్లు 3, డార్మిటరీ , రెడియో కమ్యూనికేషన్ టవర్ (65 మీటర్లు), కమ్యూనిటీ హాలు, కోస్టల్ పోలీస్ స్టేషన్, ట్రాన్స్‌పోర్టు గోదాం తదితర 29 భవనాలను నిర్మించాల్సి ఉండగా 23 భవాలకు స్లాబ్‌లు వేశారు. మరో ఆరు భవనాల నిర్మాణం కొనసాగుతోంది. ఎస్‌టిపి 500 కెఎల్‌డి, ఫ్రెష్‌వాటర్ ఎలివేటెడ్ రిజర్వాయర్, గ్రౌండ్ లెవెల్ స్టోరేజీ రిజర్వాయర్, సి వాటర్ ఫ్లషింగ్ ట్యాంక్, ఆర్‌వో వాటర్ ప్యూరిఫికేషన్ ట్యాంక్, వర్షపు నీటి నిల్వ ట్యాంకులు నిర్మించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నిర్ధేశించిన గడువులో ప్రాజెక్టు పూర్తికి కాంట్రాక్టు సంస్థ నిర్మాణంలో వేగం పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

పట్టుదలతో చదవితే ఉత్తమ ఫలితాలు

అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లంకమ్మ ప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి యువి సుబ్బారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలి

ఖచ్చితత్వాన్ని అమలు చేయడం ఒక గొప్ప విజయమని, దీన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ వినియోగదారుడు ప్రశ్నించే హక్కును కలిగి ఉండాలన్నారు. అనంతరం వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) డైరెక్టర్ ప్రేమ్ సజానీ పట్నాలా, లీగల్ మెట్రాలజీ శాఖ జాయింట్ కంట్రోలర్ కృష్ణచైతన్య, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా, సివిల్ సప్లై అదనపు సంచాలకులు కె.రంగకుమారి, జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎ.పాపారావు పాల్గొన్నారు.

మా బాధలు పట్టవా !

ఆదుకోవాలని ఈ నెల 12వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా సందర్భంగా పలువురు తమ ఆవేదనను వెల్లిబుచ్చారు.

పౌష్టికాహారం అందించాలి

జరబల దుర్గ, గ్యామా తండా పంచాయతీ

ఆరు సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ విజయవాడలోని ఓ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నాను. నాకు క్రియాటిన్ 6.0 ఉందని

డాక్టర్లు చెబుతున్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నందు వల్ల పౌష్టిక ఆహారం తప్పనిసరిగా వాడాలి. పేదరికం వల్ల పౌష్టిక ఆహారాన్ని తీసుకునే పరిస్థితి లేదు. అలానే వైద్యం చేయించుకోవడానికి నెలలో రెండుసార్లు ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుంది. ఒక్కోసారి రక్త పరీక్షలకు, మందులకు డాక్టర్ ఫీజు మొత్తం కలిపి రూ.7 వేల వరకు ఖర్చు అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం కిడ్నీ రోగులకు కూడా పెన్షన్ మంజూరు చేసి పౌష్టికాహారాన్ని అందజేయాలి.

మందులు ఉచితంగా ఇవ్వాలి

బాణావత్ ప్యాంటీ, చైతన్య నగర్ తండా

ప్రాథమిక వైద్యశాలలో కిడ్నీ డాక్టర్‌ను ఉంచి అన్ని రకాల మందులు ఉచితంగా అందజేయాలి. అలానే అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేస్తేనే ఉపయోగకరంగా ఉంటుంది. ప్రైవేటు ఆసుపత్రులలో రక్త పరీక్షలు చేపించుకోవడానికి 15 నుండి 16 వందల వరకు ఖర్చు అవుతుంది. గవర్నమెంట్ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు లేకపోవడం వల్ల బయట మందుల షాపుల్లో కొనుక్కోవాల్సి వస్తుంది. మాకు ఎలాంటి ఆదాయం లేకపోవడం వల్ల రక్త పరీక్షలకు, మందులు కొనుక్కోవడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

కిడ్నీ రోగులందరికీ పెన్షన్ ఇవ్వాలి

బాణావత్ కేసరియా, గొల్లమందల తండా

కిడ్నీ వ్యాధులు సోకిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తేనే కొంతకాలం పాటు వైద్యం చేపించుకుంటాం. ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేపించుకోవడానికి రక్త పరీక్షలతో సహా నెలకు పది వేల వరకు ఖర్చు అవుతున్నాయి. గతంలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేపించుకున్న నేను ప్రస్తుతం ఆర్థిక స్థోమత లేకపోవడం వల్ల గవర్నమెంట్ ఆసుపత్రిలోనే మందులు వాడుతున్నాను. అన్ని రకాల మందులు అందజేసి. రక్త పరీక్షలు కూడా చేయించి కిడ్నీ డాక్టర్‌ను అందుబాటులో ఉంచితే బాగుంటుంది. కృష్ణా జలాలను కూడా క్రమం తప్పకుండా అందజేయాలి.

ప్రకటన

మా క్లయింటు గంగానమ్మ టవర్స్, గంగానమ్మ గుడివెనుక, గొల్లపూడి విజయవాడ, రూరల్ మండలం, కాపురస్తులు శ్రీ మానికొండ రమేష్‌బాబుగారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా... ఈ దిగువ ఐటం నెం. 1 టు 4 దాఖల షెడ్యూలు ఆస్తులను మా క్లయింటు ఈ క్రింద తెలిపిన రిజిష్టర్ విక్రయ దస్తావేజుల ద్వారా వారి పేరున క్రయం పొందియున్నారని తెలిపియున్నారు.

ఐటం నెం	దస్తావేజు తేది	దస్తావేజు నెం.	సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు
1.	20-01-2009	125 / 2009	నూజివీడు
2.	19-12-2005	5466 / 2005	కంచికచర్ల
3.	19-12-2005	5467 / 2005	కంచికచర్ల
4.	30-11-2006	5646 / 2006	నూజివీడు

మా క్లయింట్ పైన తెలిపిన 4 ఒరిజినల్ దస్తావేజులను తన బ్యాగ్‌లో పెట్టుకొని తన బైకు పైన విజయవాడ, స్వాతి సెంటర్, భవానిపురం వద్దగల ఫొటోస్టాట్ సెంటర్ నందు ఫొటోస్టాట్ తీయించుకొని ఇంటికి తిరిగి వచ్చుచుండగా దారిలో సదరు ఒరిజినల్ దస్తావేజులు గల బ్యాగ్ ఎక్కడో జారిపడిపోయినది. మా క్లయింట్ ఫొటోస్టాట్ సెంటర్ వద్దకు వెళ్ళి పరిసరాలలో విచారించినప్పటికి సదరు బ్యాగ్ కనిపించలేదు. కావున పై నెంబరుగల ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనను దొరికిన ఎడల మాకు గాని మా క్లయింటుకుగాని అందజేయవలసినదిగా కోరుచున్నాము. కావున షెడ్యూల్ ఆస్తులపై దస్తావేజు ద్వారా ఎవరైనను మా క్లయింటు ప్రమేయము లేకుండా ఏవైనా లావాదేవీలు జరిపిన ఎడల అవి చట్టరీత్యా చెల్లనేరవు మరియు మా క్లయింటును బైండు చేయజాలవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్

ఐటం నెం. 1: ప్రస్తుత ఏలూరు జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) నూజివీడు సబ్-రిజిస్ట్రార్ ఇలాకా, ఆగిరిపల్లి రెవెన్యూ మండలం, నూగొండపల్లి గ్రామము దాఖల ఆర్.యస్.నెం. 157/3 దాఖల, ఫ్లాట్ నెం 1 దాఖల చ॥గ॥ 398.27 ఖాళీ నివేశన స్తలమునకు **హద్దులు: తూర్పు:** అ. 30లు వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** ప్లాటు నెం. 2 దాఖల ఆస్తి హద్దు; **పడమర:** సర్నాల పరశురామయ్య వగైరాల భూమి; **ఉత్తరం:** విజయవాడ-ఆగిరిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు.

ఐటం నెం.2: ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) కంచికచర్ల సబ్-రిజిస్ట్రార్ ఇలాకా, పరిటాల గ్రామము దాఖల ఆర్.యస్.నెం. 544/2 దాఖల, ఫ్లాట్ నెం 32 దాఖల చ॥గ॥ 100 ఖాళీ నివేశన స్తలమునకు **హద్దులు: తూర్పు:** మాచే వదలబడిన రోడ్డు హద్దు; **దక్షిణం:** ప్లాటు నెం. 33 హద్దు; **పడమర:** ప్లాటు నెం. 42 హద్దు; **ఉత్తరం:** ప్లాటు నెం. 31 హద్దు;

ఐటం నెం.3: ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) కంచికచర్ల సబ్-రిజిస్ట్రార్ ఇలాకా, పరిటాల గ్రామము దాఖల ఆర్.యస్.నెం. 544/2 దాఖల, ఫ్లాట్ నెం 4 దాఖల చ॥గ॥ 100 ఖాళీ నివేశన స్తలమునకు **హద్దులు: తూర్పు:** మాచే వదలబడిన రోడ్డు హద్దు; **దక్షిణం:** ప్లాటు నెం. 5 హద్దు; **పడమర:** ప్లాటు నెం. 21 హద్దు; **ఉత్తరం:** ప్లాటు నెం. 3 హద్దు;

ఐటం నెం. 4: ప్రస్తుత ఏలూరు జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) నూజివీడు సబ్-రిజిస్ట్రార్ ఇలాకా, నూజివీడు మున్సిపాలిటీ పరిధిలో చేరిన నూజివీడు పట్టణము, దాఖల ఆర్.యస్.నెం. 399, 400, 401 మరియు 798, ఎల్.పి. నెం. 60/06/జి లోని ప్లాట్ నెం. 1 దాఖల చ॥గ॥ 273.5 ఖాళీ నివేశన స్తలమునకు **హద్దులు: తూర్పు:** ప్లాను దాఖల అ. 40లు వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** ప్లాను దాఖల ప్లాటు నెం. 2 దాఖల; **పడమర:** ప్లాను దాఖల చూపబడిన ఖాళీ స్తలము; **ఉత్తరం:** మండలపరిషత్ పాఠశాల స్తలము.

ఇట్లు: **డి.పి. రామక్రిష్ణ, బి. రామారావు, డి. పృథ్వీ.** న్యాయవాదులు
డో.నెం. 59-5-2, ఐ.టి.ఐ. బస్టాప్ లైన్, అశోక్ నగర్, విజయవాడ-10 ✆ 98490 82858

ప్రయాణికులతో పిఎన్ బస్‌స్టేషన్లో రద్దీ

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ పిఎన్ బస్‌స్టేషన్‌లో బుధవారం మధ్యాహ్నం నుంచి రద్దీ నెలకొంది. గురువారం క్రిస్‌మస్ పండుగ సందర్భంగా పట్టణాల నుంచి గ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో పాటు అలాగే విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడంతో విద్యార్థులతో కిటకిటలాడింది. ఈ క్రమంలో సరైన ఆర్టీసి సర్వీసులు అందుబాటులో లేక ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ముఖ్యంగా విజయవాడ కేంద్రంగా నుంచి రాయలసీమ, ఉత్తరాంధ్ర, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు వెళ్లే ప్రయాణికులతో బస్‌స్టేషన్ కిక్కిరిసిపోయింది. బస్‌స్టేషన్ ఎదురు ప్రధాన రహదారితో పాటు బస్‌స్టేషన్ ప్రాంగణం మొత్తం ఆర్టీసి సర్వీసులతో పాటు ప్రయివేటు వాహనాలు, ప్రయాణికులతో రద్దీ ఏర్పడింది. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ రద్దీ కారణంగా జనం రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. సమయానికి ఆర్టీసి సర్వీసులు అందుబాటులో లేకపోవడంతో ప్రయివేటు వాహనాల హవా నడిచింది. కార్లు, ఇతర ప్రయివేటు వాహనాలు ఆర్టీసి బస్‌స్టేషన్ సమీపంలోనే పార్కింగ్ చేస్తూ, ఆర్టీసి ప్రయాణికులను రాబట్టుకుంటూ, ఆర్టీసి రాబడికి ప్రయివేటు వాహనాలు గండికొట్టే పనికి పూనుకున్నాయి. ఆర్టీసి బస్‌స్టేషన్‌లో ఆయా ప్లాట్‌పారమ్స్ వద్ద ప్రయాణికులు బస్సులు ఎక్కేసయములో విబీరీతమైన రద్దీ పెరిగి తొక్కిసలాట వరకు దారి తీసింది. బస్సులు ఎక్కే సందర్భంలో బష్‌స్టేషన్‌లోని ఆయా ప్లాట్‌ఫారాల వద్ద ఏర్పడిన రద్దీని నియంత్రణ చేయడానికి సరైన ట్రాఫిక్ ఇనిస్పెక్టర్లు, సెక్యూరిటీ లేనందున వత్తిడి పెరిగింది. చిన్నారులు, వృద్దులు, మహిళలు బస్సులు ఎక్కాలంటే తీవ్ర అగచాట్లు ఎదుర్కోవాల్సి వచ్చిందనే విమర్శలు లేకపోలేదు.

CHANGE OF NAME

I, YASODA KUCHIPUDI (OLD NAME), D/O. KUCHIPUDI BHASKAR RAO, RESIDING AT NO. 48-11-100, FLAT NO. C-5, NIRMALA APARTMENT, NEAR ANJANEYASWAMY TEMPLE, CURECY NAGAR STREET, VIJAYAWADA-520008, NTR DISTRICT, ANDHRA PRADESH. HEREBY DECLARE THAT I HAVE CHANGED MY NAME FROM YASODA KUCHIPUDI (OLD NAME) TO **KONDAMUDI YASODA** W/o **KONDAMUDI SESHAGIRI** (LATE). HENCEFORTH I SHALL BE KNOWN AS **KONDAMUDI YASODA** FOR ALL PURPOSES.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD
O.S.NO.1682 OF 2024

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff

And

D1.Sri Orathel Tomy Lukose,(Died) & another D2.Smt.Jobini Tomy,W/o.Sri Orathel Tomy Lukose, aged not known to the petitioner/plaintiff but major, R/o. Peta Kalidindi, Kalidindi Mandal, Elurupadu, Krishna District, Andhra Pradesh-521344, ... Defendants

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,55,075.12Ps. (Rupees One Lakh Fifty Five Thousand Seventy Five and Twelve Paiseonly) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to **08-01-2026** for your appearance in person or through duly appointed Advocate at **10-30**A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036

మహారాజశ్రీ నందిగామ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
దావా నెం.20/2021

Between:
దేవవరపు సూర్యనారాయణ ...వాది
మరియు
1.గొల్లపూడి రామతారకం
2.గొల్లపూడి రాజేష్, తండ్రి (లేటు) అప్పారావు
3.బోడపాటి చైతన్య తండ్రి (లేటు) అప్పారావు
...ప్రతివాదులు

ప్లాట్ నెం.404, నందిగామ టిటిడి కళ్యాణ మండపం దగ్గర, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబరు దావాలో, వాదికి రావలసిన బాకీ మొత్తం రాబట్టుకొనుటకై, పై కోర్టులో దావా వేయగా, 2,3 ప్రతివాదులు దావా సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ది.9.1.2026న వాయిదా వున్నది. సదరు వాయిదా తేదీన 2,3 ప్రతివాదులు పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10.30ని.లకు హజరుకాగలరు.లేని యెడల మీ పరోక్షంగా విచారించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

//By Court Order//

వాయిదా తేది.09-01-2026

మన్నెం నారాయణరావు,
న్యాయవాది, నోటరి, నందిగామ,
ఎన్టీఆర్ జిల్లా. సెల్. 9490952102

నందిగామ,
ది.24-12-2025.

మహారాజశ్రీ అడిషనల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) నందిగామ కోర్టులో
ఓ.యస్. 59/2023

బిట్వీన్ :
దండా జగన్నాథరావు, తండ్రి : దశరథరామయ్య, జుజ్జూరు గ్రామం ....వాది
మరియు
షేక్ నాగూల్‌మీరా, తండ్రి మౌలాలి, డోర్ నెం.1-3/10-5, నాగుల్‌మీరా వీధి, గుప్తా సెంటర్, విద్యాధరపురం, విజయవాడ ... ప్రతివాది

దావా సమనులు

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయివున్నారు. సదరు దావా విషయంలో ఎట్టి అభ్యంతరాలు వున్నా తెలుపుకునే నిమిత్తం ది. 31-12-2025వ తేదీన పై కోర్టు వారి ఎదుట వాయిదా అయివున్నది. సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు వాయిదాకు హాజరుకిని యెడల మీ పరోక్షమున దావాలో కోర్టువారు తీర్మానించెదరు.

ఇట్లు
కట్టా కిరణ్‌కుమార్,
టి.కాంతారావు,
వాది తరపు న్యాయవాదులు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, కంచికచర్ల
బహిరంగ వేలము

ఆర్.ఓ.సి. నెం.5/2025 **తేది. 23 .12.2025.**

యన్.టి.ఆర్. జిల్లా కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామ పంచాయితీనకు సంబంధించిన ఈ దిగువ ఉదహరించిన డి.వి.ఆర్. షాపింగ్ కాంప్లెక్స్ షాపులకు ది.26.12.2025వ తేదీ మధ్యాహ్నం గం.03.00లకు పంచాయితీ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. బహిరంగ వేలం పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించుటకు లేక రద్దు చేయుటకు ఏవిధమైన కారణం చూపక వాయిదా వేయు అధికారము పంచాయితీ కార్యదర్శివారికి కలదు. వివరములకు కార్యాలయ పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	ఐటమ్ వివరము	కాలము
1.	డి.వి.ఆర్. షాపింగ్ కాంప్లెక్స్ షాపు నెం.1 నుండి 11 వరకు మరియు 13 నుండి 27 వరకు	ది. 1. 1. 2026 నుండి ది.31.12.2028 వరకు (మూడు సంవత్సరముల కాలము)

(సం) వి. సుబ్రహ్మణ్యం,
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, కంచికచర్ల.

'గ్రామ ఆరోగ్య వనం' స్ఫూర్తిదాయకం : కలెక్టర్

ప్రజాశక్తి-నాగాయలంక : మండల పరిధిలోని టి.కొత్తపాలెం పంచాయతీ చేపట్టిన గ్రామ ఆరోగ్యవనం కార్యక్రమం జిల్లాలోని అన్ని పంచాయతీలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ బాలాజీ అన్నారు. బుధవారం ఉదయం టి.కొత్తపాలెం పంచాయతీని సందర్శించిన ఆయన మాట్లాడుతూ సర్పంచ్ శివ పార్వతి, పంచాయతీ కార్యదర్శి ఆది అశోక్‌ల చొరవతో గ్రామంలో వినూత్నమైన కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ప్రశంసించారు. పంచాయతీ పరిధిలో గ్రామ "ఆరోగ్య వనం" ఏర్పాటు చేసి, వివిధ రకాల మెడిసినల్ ప్లాంట్స్‌ను పెంచడం అభినందనీయమైన అంశమని, కాలువ గట్లు, పోరంబోకు స్థలాలను సద్వినియోగం చేసుకొని పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మంచి ఉదాహరణగా నిలుస్తున్నారని అన్నారు. గ్రామంలోని డంపింగ్ యార్డును పూర్తిగా శుభ్రపరచి పార్కుగా మార్చడం అభినందనీయమన్నారు. "ఇది స్వచ్ఛతా, సౌందర్యం రెండింటినీ సమన్వయంగా ముందుకు తీసుకెళ్లిన చక్కని ప్రయత్నమని కొనియాడారు. ఈ విధమైన కార్యక్రమాలను జిల్లాలోని ప్రతి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ బండ్రెడ్డి మల్లికార్జునరావు, నాగాయలంక ఎంపిడివో, తహసీల్దార్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కంభంపాటి రామ్మోహనరావుకు పలువురు పరామర్శ

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : టీడీపీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామమోహనరావు తల్లి కంభంపాటి వెంకట నరసమ్మ ఇటీవల వయోభారంతో మృతిచెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయన స్వగ్రామం ఉంగుటూరు మండలం, పెద్ద ఆవుటపల్లి గ్రామంలో బుధవారం ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు, రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారధి, ఎపి పొల్యూషన్ బోర్డు చైర్మన్ కృష్ణయ్య, స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ వడ్రాణపు హరిబాబు నాయుడు, సినీ ప్రొడ్యూసర్ ఘట్టమనేని ఆదిశేషగిరి తదితర ప్రముఖులు వెంకట నరసమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మాజీ సర్పంచ్ గూడపాటి తులసి మోహన్, గన్నవరం పిఎసిఎస్ మాజీ చైర్మన్ కాసర్నేని పాండురంగారావు (రంగబాబు), గన్నవరం ఎంపిటిసి పడమట రంగారావు, గన్నవరం మాజీ ఉప సర్పంచ్ జాస్తి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

జనవరి నుండి రేషన్ షాపుల్లో గోధుమ పిండి పంపిణీ : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : 2026 జనవరి నుండి కృష్ణాజిల్లా మచిలీపట్నం నగరంలో చౌక ధరల దుకాణముల ద్వారా బియ్యం, పంచదారతో పాటుగా నగర కార్డుదారులకు కార్డు ఒక్కింటికి ఒక కిలో చొప్పున "చక్కి గోధుమ ఆటా'ను పంపిణీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తెలిపారు.కాబట్టి వినియోగదారులందరు వారికి కేటాయించిన చౌక ధరల దుకాణము నుండి బియ్యము, పంచదార తో పాటుగా కిలో ఒక్కింటికి 20 లు చొప్పున చెల్లించి 'చక్కి గోధుమ ఆటా'ను పొందవచ్చున్నారు. సదరు చక్కి గోధుమ ఆటాలో పోషక విలువలు అధికంగా వున్నందున కార్డుదారులు ఈ అవకాశమును ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం వయోవ ద్ధులు (65 ఏళ్ల పైబడినవారు), మంచాన పడిన వారు, వికలాంగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, జనవరి 2026కి సంబంధించిన నిత్యావసర సరుకులను డిసెంబర్ 26, 2025 నుంచే (5 రోజులు ముందుగా) పంపిణీ చేయాలని నిర్ణయించామమన్నారు. అర్హులైన వారు ఈ ప్రత్యేక సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నూతన కమిటీ నియామకంలో అవనిగడ్డకు ప్రాధాన్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నూతన కమిటీని పార్టీ అధిష్టానం ప్రకటించింది. పార్టీని బలోపేతం చేసే దిశగా అనుభవం, సేవాభావం కలిగిన నాయకులను కమిటీలోకి ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అవనిగడ్డ నియోజకవర్గం చెందిన లకనం నాగాంజనేయులును జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించగా, మోపిదేవికి చెందిన రాగి రత్నగిరినీ జిల్లా అధికార ప్రతినిధిగా, కొల్లూరి బసవేశ్వర రావుని జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా, అవనిగడ్డ కు చెందిన అవనిగడ్డ ప్రకాశం, సోలే భార్గవి, తోట తోట వెంకట నాగలక్ష్మిలను జిల్లా కార్యదర్శులుగా నియమించారు. నూతనంగా నియమితులైన నాయకులకు అవనిగడ్డ నియోజకవర్గం పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు, ఎన్నారై బోబ్బా గోవర్ధనలు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వర్తించి, ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి మరింత ఆదరణ పెంచాలని వారు ఆకాంక్షించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పెడన : ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పేదవర్గాలందరికీ వైద్య సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పెడన నియోజకవర్గంలోని పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 31 మందికి మంజూరైన 15 లక్షల 80 వేల 888 రూపాయల చెక్కులను పెడన టిడిపి కార్యాలయంలో బుధవారం అందించారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో ఆంధ్ర లయోలా కళాశాలకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి- ఉయ్యూరు : ఏజీఅండ్ ఎస్ఎస్ కళాశాల ఆవరణలో రెండు రోజులపాటు నిర్వహించిన కృష్ణా విశ్వ విద్యాలయం అంతర్ కళాశాలల బాలుర బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం ముగిసాయి. అత్యంత ఉత్కంట భరితంగా జరిగిన పోటీల్లో విజయవాడ ఆంధ్రలయోలా కళాశాల విద్యార్థులు ప్రథమ, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ద్వితీయ, కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. విజేతలకు ఏజీఅండ్ సీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శివనాథ్ బహుమతులు అంద జేశారు. పోటీల్లో ప్రతిభ కనపరచిన వారిని జనవరి 2 నుంచి 6వ తేదీవరకు జరిగే సౌత్ జోన్ అంతర్విశ్వ విద్యాలయాల టోర్నమెంట్లో లో కృష్ణావిశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహించే జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన వారిని ప్రిన్సిపాల్ శివనాథ్, పిజికల్ డైరెక్టర్ పి.చంద్రబాబు అభినందించారు.

మాట్లాడుతున్న పెద్దు వెంకట రత్నం

28న బిల్డింగ్ ప్లాటినం జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలోని ది. రాయినగర్ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా దాని 75వ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు ఈ నెల 28 ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని సొసైటీ అధ్యక్షులు పెద్దు వెంకట రత్నం తెలిపారు. బుధవారం ఎంప్లాయిస్ కౌన్సిలర్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొసైటీ స్థాపనకు అభివృద్ధికి విశేష కృషి చేసిన డాక్టర్ సి.ఎల్. రాయుడు, కె. పెద వెంకటరాయుడు విగ్రహాలు ఈ సందర్భంగా ఆవిష్కరణ అనంతరం జ్ఞాపకార్థ సభ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు నార్ల వెంకటేశ్వరరావు, వై నరసింహారావులు, గన్నవరం గ్రామ సర్పంచ్ పాలడుగు వెంకటరామ వరప్రసాద్ (నాని), విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు వైస్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, కార్యదర్శి మన్నే సుందరరావు, పాలకవర్గ సభ్యులు కాట్రగడ్డ రామచంద్ర జోషి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మన్నే సుందరరావు, కాట్రగడ్డ రామచంద్ర జోషి తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ మంజూరు ధృవీకరణ పత్రం అందిస్తున్న దృశ్యం

సోలార్ విద్యుత్ వినియోగం మరింత పెరగాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : పర్యావరణహితమైన సోలార్ విద్యుత్ వినియోగం మరింతగా పెరగాలని ఆవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాల యంలో సోలార్ విద్యుత్ 400వ కనెక్షన్ దారుకు సబ్సిడీ మంజూరు ధృవీకరణ పత్రం అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో గృహాలు, వ్యవసాయ మోటార్లకు సోలార్ విద్యుత్ ఎప్పటినుంచో వినియోగంలో ఉందన్నారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ వినియోగం విస్తృతంగా పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ ఈ వివి చిరంజీవి కలసి సోలార్ విద్యుత్ కనెక్షన్ పొందిన బొప్పన శేష రావుకు రూ 78 వేల సబ్సిడీ మంజూరు ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు విద్యుత్ శాఖ ఈఈ బీవీ సుధాకర్, అవనిగడ్డ, చల్లపల్లి, డి ఈ ఈ లు నడకుదుటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, పులి శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ప్రచార కార్యదర్శిగా రావి రత్నగిరి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం చెందిన తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రావి రత్నగిరి కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా రత్నగిరి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుకు తదితరులకు అభినందనలు తెలిపారు.

మార్చురి వద్ద సింహాద్రి రమేష్‌బాబు

భాగ్యరావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజేరు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిరివెళ్ల భాగ్యరావు కు మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు నివాళులర్పించారు. బుధవారం అవనిగడ్డ ఏరియా వైద్యశాలలో మార్చరీలో ఉన్న భాగ్యరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ సర్పంచ్ నలుకుర్తి పృధ్విరాజ్, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు యాసం శివ, చింతా ఉమామహేశ్వరరావు, పార్టీ నాయకులు గరికపాటి కృష్ణారావు, అన్నపురెడ్డి పరమాత్మ, ముడిమి అయ్యప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆటలకు స్థలం కేటాయింపు

ప్రజాశక్తి-నందివాడ : మండలంలోని కుదరవల్లి గ్రామంలో ఉన్నటువంటి ఎంపీయుపి స్కూల్ విద్యార్థులకు ఆట మైదానం లేకపోవడంతో దాతలు ముందుకు వచ్చి విద్యార్థులు ఆడుకునేందుకు స్కూల్ ఎదురుగా ఉన్న స్థలాన్ని కేటాయించారు. పాఠశాలలో మైదానాలు లేకపోవడం, ఉన్నా అవి సరిగా లేకపోవడం, లేదా ఇతర అవసరాలకు వినియోగించడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, దీనివల్ల వారి శారీరక, మానసిక వికాసం కుంటుపడుతోందని కుదరవల్లి మాజీ సర్పంచ్ మసిముక్కు వేణుగోపాలరావు అన్నారు. ఆటలు లేకపోతో శారీరక శ్రమ తగ్గిపోతుందని, దాతల సహకారంతో పాఠశాల ఎదురుగా ఉన్న స్థలాన్ని మైదానానికి కేటాయించినట్లు వేణు పేర్కొన్నారు.

అన్న క్యాంటీన్ కార్మికులకు జీతాలు చెల్లించాలి

- సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ: విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్‌లలో విధులు నిర్వర్తిస్తున్న సుమారు 70 మంది కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలో బుధవారం భవానిపురం ప్రాంతంలో ఉన్న అన్న క్యాంటీన్ ను సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలను కలిసి మాట్లాడారు. ప్రధానంగా రైస్ సక్రమంగా ఉడకడంలేదని తెలిపారు. ఇడ్లీకి తగిన విధంగా సాంబారు వేయాలని కోరారు. అదేవిధంగా నగరంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, ఏ విధంగా కుటుంబాల్ని పోషించాలని కార్మికులు బోయి సత్యబాబు వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రూ.12 వేల వేతనం ఇచ్చేవారని, ప్రస్తుతం ఎనిమిది వేలు మాత్రమే ఇస్తున్నారని గుర్తింపు కార్డు ఈఎస్ఐ పీఎఫ్ లు జమ చేయడం లేదని తెలిపారు. అందరికీ ఆహార అందిస్తూ ఆకలి తీరుస్తూ సేవలందిస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం అన్యాయం అన్నారు. అక్షయపాత్ర సంస్థ వేరొక ప్రైవేట్ కాంట్రాక్ట్‌కి ఇవ్వడం వలన కార్మికులకు అన్యాయం జరుగుతుందని కావున ప్రభుత్వం కార్మికుల నిర్వహణ బాధ్యతను చేపట్టి న్యాయం చేయాలని కోరారు. వెంటనే జిల్లా కలెక్టర్ ,కమిషనర్ స్పందించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో కార్మికుల పక్షాన ఆందోళన పోరాటం చేపడతామని తెలిపారు.

సంక్షేమ పథకాలు విస్తృతంగా అమలు : సౌమ్య

ప్రజాశక్తి- నందిగామ : కూటమి ప్రభుత్వం పాస్టర్ల గౌరవ వేతనం కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ.51 కోట్లను విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. నందిగామ నియోజకవర్గంలో 50 మంది పాస్టర్లకు గాను రూ.30 లక్షల మొత్తాన్ని విడుదల చేసినట్లు ఆమె వెల్లడించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు.

పిళ్లా శ్రీనివాసరావుకు ఎంపి పరామర్శ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : టీడీపీ నేత పిళ్లా శ్రీనివాసరావు మాతృమూర్తి పిళ్లా నూకమ్మ ఇటీవల మరణించిన నేపథ్యంలో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని బుధవారం పిళ్లా శ్రీనివాసరావును పరామర్శించారు. ఈ సందర్భంగా నూకమ్మ చిత్రపటం వద్ద ఆయన నివాళులర్పించారు. పిళ్లా శ్రీనివాసరావు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీనివాసరావును పరామర్శించిన వారిలో కొత్త అమ్మవారి గుడి దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, బీసీ నాయకులు ఎన్ వి రావు, బాయన శేఖర్ బాబు, పోతిన వెంకట మహేష్,పలు తెలుగుదేశం డివిజన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, కుప్పల గంగాధర్ రెడ్డి, 49వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బడుగు వెంకన్నతోపాటు నగరాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేవర సాయి సుధాకర్, కూటమి నాయకులు బొల్లి ప్రసాద్, వడిపిన రాము, ప్రభుదాస్, తదితరులు ఉన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

ప్రజాశక్తి- విజయవాడ సిటీ

35 సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు పెంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం 40వ డివిజన్ భవానిపురం లారీ స్టాండ్ వద్ద కార్మికుల గేట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు కార్పొరేటర్ బి సత్యబాబు, సర్కిల్ వన్ కార్యదర్శి వి సాంబశివరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలు, ప్రాణాల రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల కి పెంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ తోపాటు రూ. 10 లక్షలు గ్రాట్యూటీ, పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలన్నారు. కుటుంబ సభ్యులకు పని కల్పించాలని. సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల రక్షణ కోసం సిఐటియు అఖిలభారత 18 మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లేష్, తాతారావు, అచ్చయమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బాదంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : కాలిఫోర్నియా బాదంతో పాటు చక్కని ఆరోగ్యం పొందవచ్చని ప్రముఖ పోషకాహార నిపుణులు డాక్టర్ లీలా కృష్ణ స్వామి అన్నారు. నగరంలోని ఓ హోటల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. కాలిఫోర్నియా బాదం ఆరోగ్యకరమైన మంచితనంతో బహుమతి సంప్రదాయాలను కొనసాగించండని తెలిపారు. సహజ సిద్ధమైన 15 ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా బాదంతో గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తూ, శాశ్వత శక్తిని అందిస్తాయి అని తెలిపారు. ఆకలి నియంత్రణలో సహాయపడతాయని వెల్లడించారు. కాలిఫోర్నియా బాదం గింజలు ప్రతి వంటలో ప్రముఖంగా కనిపిస్తాయని, అవి రుచి పరంగా మాత్రమే కాకుండా మన ఆరోగ్యానికి వాటి ప్రయోజనాల కోసం కూడా అవి ముఖ్యమైనవని అన్నారు.

కెఎఫ్‌సిలో నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నూతన సంవత్సర వేడుకలు నిర్వహించేందుకు కేఎఫ్‌సిలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఎం.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పుడు మరింత అద్భుతంగా, క్రిస్పీగా, ఫింగర్ లికింగ్ అంత రుచికరంగా మారాయన్నారు. ఈ వేడుకల కోసం కేఎఫ్‌సీ ఒక ఎపిక్ ఫీస్ట్‌ను తీసుకువస్తోందని తెలిపారు. చికెన్ ప్రియులు తమకు ఇష్టమైన సిగ్నేచర్ హాట్, క్రిస్పీ చికెన్, జ్యుసి బోన్‌లెస్ చికెన్ స్ట్రిప్స్, ఫ్రైస్, చల్లని పెప్సీ, వివిధ రకాల రుచికరమైన డిప్‌లను ఆస్వాదించవచ్చని తెలిపారు. కేవలం రూ.799 నుంచి ప్రారంభమయ్యే ధరతో ఈ ఎపిక్ ఫీస్ట్ ఆఫర్ ఇప్పుడు ఎంపిక చేసిన మార్కెట్లలో ఉంటాయన్నారు.

ఎంపిని కలిసిన 42 ప్లాట్ల బాధితులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : భవానీ పురం జోజినగర్ కరెంట్ ఆఫీస్ రోడ్డు కు చెందిన 42 మంది బాధిత ప్లాట్ యాజమానులు ఎంపీ కేశినేని శివనాథ్ ను బుధవారం గురునానక్ కాలనీలోనిఎంపీ కార్యాలయంలో కలిశారు. ప్లాట్ విషయంలో తమకి జరిగిన అన్యాయం గురించి ఎంపీ శివనాథ్ కు వివరించారు . ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన ఎంపీ కేశినేని శివనాథ్ ఇప్పటికే ఈ విషయం తన దృష్టికి వచ్చిందని...దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి వివరాలు తెలుసుకుంటానని, అన్యాయం జరగనివ్వని, త్వరలోనే సమస్యను పరిష్కరించి న్యాయం జరిగేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిసిన వారిలో ప్లాట్ ఓనర్స్ ప్రవీణ్, లక్ష్మీనారాయణ, ఎల్లారావు, విజయలక్ష్మీ, బి.ఎల్లరావు, మంజునాథ్ లతో పాటు తదితరులు వున్నారు.

27న కెఎల్‌యు స్నాతకోత్సవం

- 5 వేల మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ 15వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 27వ తేదీన వడ్డేశ్వరంలోని వర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ జి.పార్థ సారధివర్మ తెలిపారు. నగరంలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 5 వేల మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయనున్నట్లు తెలియచేశారు. ఇందులో 184 మంది పిహెచ్‌డి, 700 మందికి పైగా పోస్ట్ గ్రాడ్యుయేషన్, 4 వేల 5 వందల మందికి పైగా అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. అలాగే గత విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరచిన 44 మంది విద్యార్థులకు బంగారం, 40 మందికి రజత పతకాలను, నగదు బహుమతులను అందించనున్నట్లు ఆయన చెప్పారు. స్నాతకోత్సవం కార్యక్రమానికి నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా అధ్యక్షులు ప్రొఫెసర్ వినోద్ కె. సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. టాటా మెమోరియల్ సెంటర్, ముంబై ఎమ్‌డీ, ఐఏపీ పీడియాట్రిక్ హీమాటో-ఆంకాలజీ విభాగ చైర్ పర్సన్ ప్రొఫెసర్ శ్రీపాద్ బనవల్లి గౌరవ అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్యక్రమ సంధాత కర్త వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు తెలియచేశారు. సమావేశంలో యూనివర్సిటీ ప్రో ఛాన్సెలర్ డాక్టర్ కె ఎస్ జగన్నాధరావు, ఎం హెచ్ ఎస్ డీన్ డాక్టర్. ఎం. కిశోర్ బాబు పాల్గొన్నారు.

ఎల్ఓసిలు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని మైలవరం ఎంఎల్ఏ వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఎల్.ఓ.సీలను బుధవారం అందజేశారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో అనారోగ్య బాధితులకు లెటర్ ఆఫ్ క్రెడిట్‌లను అందజేశారు. మైలవరం పట్టణానికి చెందిన నల్లబోతుల శేషుకు రూ.1.21 లక్షలు, కొండపల్లికి చెందిన గర్నేపూడి దుర్గారావుకు రూ.70 వేల విలువైన ఎల్.ఓ.సిలు తాజాగా మంజూరయ్యాయి. వారు తక్షణమే తగు వైద్య సేవలు, శస్త్రచికిత్సలు పొంది ఆరోగ్యంగా వుండాలని ఆకాంక్షించారు. ఎన్డీఏ కూటమి నేతలు, పాల్గొన్నారు.

అంధకారంలో దళితవాడ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండల పరిధిలోని పాతనాగులూరు దళితవాడలో గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో అంధకార చీకటిలో గడుపుతున్నారు. కేవలం ఎస్సీ ఏరియాలోనే విద్యుత్ లేకపోవడంతో రాత్రివేళల్లో దోమలు, విష జంతువుల భయంతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. అలాగే క్రిస్మస్ పండుగ రోజు కూడా తాము చీకటిలో గడపవలసి వచ్చిందని అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

గుడ్ న్యూస్ మినిస్ట్రీస్‌లో క్రిస్మస్ సంబరాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యేసుక్రీస్తు మానవాళి మధ్య సహోదర ప్రేమ, శాంతిని నెలకొల్పేందుకు ఈ లోకానికి వచ్చారని, యేసు జననం మానవాళి రక్షణకు వరమని గుడ్ న్యూస్ మినిస్ట్రీస్ డైరెక్టర్, సెక్రటరీ కరిణి హేలీ అన్నారు. విజయవాడ రూరల్ నున్నలోని గుడ్‌న్యూస్ మినిస్ట్రీస్ లో బుధవారం జరిగిన క్రిస్మస్ సంబరాలు అంబరాన్నింటాయి. ఈ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ కరిణి హేలీ అధ్యక్షతన క్రిస్మస్ సందేశమిచ్చారు. మూడు దశాబ్దాల పైగా తన తండ్రి అయిన దివంగత ప్రముఖ న్యాయవాది కరణి చంటి రాజు అనాధలకు, అన్నార్తులకు, వితంతువులకు, వృద్ధులకు అపాన్న హస్తం అందించేందుకు స్థాపించిన గుడ్ న్యూస్ మినిస్ట్రీస్ నేటికి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ క్రిస్మస్ వేడుకలకు గౌరవ అతిథిగా హాజరైన నున్న పోలీస్ స్టేషన్ సిఐ పి.కృష్ణమోహన్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రబోధించిన క్షమాగుణం, కరుణ, ప్రేమ, త్యాగం ప్రతి ఒక్కరు అలవర్చుకుంటే ఈ లోకంలో శాంతిని స్థాపించవచ్చన్నారు. అనంతరం డైరెక్టర్, సెక్రెటరీ కరిణి హాలి, సిఐ పి.కృష్ణమోహన్ తదితరులు వితంతువులకు, వృద్ధులకు, నూతన వస్త్రాలు, బాలబాలికలకు ఆటవస్తువులు అందజేశారు.

చర్చీలు ముస్తాబు

ప్రజాశక్తి-కంచికచర్ల : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కంచికచర్ల మండలంలో అన్ని గ్రామాల్లో చర్చిలు అలంకరించి, విద్యుత్ దీపాలతో ముస్తాబయ్యాయి. స్థానిక చెవిటికల్లు రోడ్లో గల ఆర్సీఎం, సి యస్ఐ చర్చిలకు నిర్వాహకులు రంగులు వేసి, తోరణాలు కట్టి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. చర్చిల ముందు పెద్ద, పెద్ద స్టార్లు ఏర్పాటు చేశారు. కీసర, గండేపల్లి, పరిటాల, గని ఆతకూరు, బత్తినపాడు, కొత్త పేట, చెవిటికల్లు తదితర గ్రామాల్లో చర్చిలు ముస్తాబయ్యాయి. క్రిస్టియన్ సోదరులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు ప్రైవేట్ విద్యాలయాల్లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు..

ప్రజాశక్తి-వత్సవాయి : క్రిస్మస్ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో బిబిసిసి, బిసిసి, సి ఎస్ ఐ, హెబ్రోన్, ఆర్.సి.యం తదితర చర్చిలు ముస్తాబయ్యాయి. చర్చీలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు నూతన చర్చీలుగా కాంత వంతులతో కనిపిస్తున్నాయి. క్రైస్తవులు డిసెంబర్ 25 క్రిస్టమస్ వేడుకలు జరుపుకోవడానికి సన్నద్ధమవుతున్నారు. తెల్లవారుజాము నుంచే క్రిస్టమస్ సందర్భంగా ప్రార్ధనలు జరుపుకోవడానికి సమయత్తమవుతున్నారు.

చెత్త సేకరణ తోపుడుబండ్లు ప్రారంభం

ఫోటో రైట్ అప్ నూతన చెత్త బండ్లు ప్రారంభిస్తున్న ద శ్యం.

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నంలోని 50 డివిజన్లలో శానిటేషన్ పనులను మెరుగుపరిచేందుకు నగరపాలక సంస్థ కమిషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు నూతన చెత్త సేకరణ తోపుడుబండ్లను కొనుగోలు చేశారు. ఈ చెత్త సేకరణ తోపుడుబండ్లను, 850 డబ్బాలను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఉమ్మడి కృష్ణా జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. నగరపాలక సంస్థ కొనుగోలు చేసిన 76 తోపుడు బండ్లు విలువ అక్షరాల 19 లక్షల 80 వేలుగా, డబ్బాలు 9 లక్షల 50 వేల రూపాయలుగా కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రా, స్వర్ణాంధ్రలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్ర మాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పై కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, తెలుగు దేశం సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుబియా నాయక్ ,తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు , కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

27న గన్నవరంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 27న గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించ నున్నారని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ డి.కె.బాలాజీ పిలుపు నిచ్చారు. జోయాలుక్కాస్ జ్యూవెలరీ, వరుణ్ మోటార్స్, ఇన్నోవ్సోర్స్ సర్వీసెస్, అపోలో ఫార్మసి, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ వంటి కంపెనీలు పాల్గొంటు న్నాయని అన్నారు. 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న, టెన్త్, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసీ పూర్తి చేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 9676708041, 9494005725 నంబర్లను సంప్రదించాలని అన్నారు.

తోట ప్రేమ్‌ను అభినందిస్తున్న బండి రామకృష్ణ, తదితరులు

నాగేశ్వరస్వామి దేవాలయ చైర్మన్‌గా తోట ప్రేమ్ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం తపసిపూడి గ్రామంలోని శ్రీ నాగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్‌గా ప్రముఖ గుండె వైద్య నిపుణులు తోట ప్రేమ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, బండి రామకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గా ప్రసాద్ ,కొనకళ్ళ జగన్నాథరావు బుల ్లయ్య, గొర్రెపాటి గోపీచంద్ ,లంకిశెట్టి బాలాజీ కూటమి నాయకులు పలువురు పురప్రముఖులు తపసిపూడి గ్రామస్తులు తోట ప్రేమ్‌కు అభినందనలు తెలిపారు.

గూడూరు మండలం టిడిపి అధ్యక్షుడిగా నాగబాబు

ప్రజాశక్తి-గూడూరు : పెడన నియోజక వర్గం గూడూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా గోపి నాగబాబు, ఉపాధ్యక్షులుగా వాక శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా తోట వేణు లను పెడన శాసనసభ్యులు కాగితకృష్ణప్రసాద్ బుధవారం దుశ్శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా కాగిత మాట్లాడుతూ ఇచ్చిన పదవులకు వన్నె తెచ్చేలా కార్యకర్తలను కలుపుకొని, అన్ని వర్గాల వారిని కలుపు కుంటూ మండల పార్టీ పటిష్టంగా పనిచేసే విధంగా ముందుకు తీసుకువెళ్ళాలని సూచించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివి ఇన్‌స్టిట్యూట్‌లో ఉచిత ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లోని ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆంధ్ర హాస్పిటల్స్, విజయ వాడ వారి సహకారంతో ఉచిత ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర హాస్పిటల్స్, విజయవాడ డైరెక్టర్ డా. అచ్యుత బాబు కామి నేని మార్గదర్శకత్వంలో వైద్య బృందం పాల్గొని ప్రజలకు ఈసీజీ ఈఎన్‌టీ, దంత పరీక్షలు, కిడ్నీ సంబంధిత పరీక్షలు, కంటి పరీక్షలు తో పాటు రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి, బీఎంఐ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్ష లను నిర్వహించారు. అనుభవజ్ఞులైన వైద్యులు ప్రజలకు తగిన ఆరోగ్య సలహాలు అందిస్తూ, వ్యాధుల నివారణ, ఆరోగ్యకర జీవనశైలిపై అవగాహన కల్పిం చారు. ఈ

కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మణరావు హాజరై మాట్లాడుతూ ఇటువంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించే కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. ఈశిబిరంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. ఎల్. వినోద్ కుమార్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఇద్దరు ఎంపిక

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా నుంచి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న వారిలో ఇద్దరు దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 23, 24 తేదీలలో పోరంకి మురళి రిసార్ట్స్‌లో రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో మొత్తం 11 మంది జిల్లా ప్రతినిధులు పాల్గొ నగా, బాలల కేటగిరీలో గుడివాడ మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌కు చెందిన ఎస్. అశ్విన్ కుమార్ విజేతగా నిలిచారని, ఉపాధ్యాయుల కేటగిరీలో మచిలీపట్నం మండలం గుండుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యా యులు బి. సోమేశ్వర రావు విజేతగా నిలిచారని వివరించారు.

కనకమేడల రవీంద్ర కుమార్ నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : సుప్రీంకోర్టు అదనపు సొలిసిటర్ జనర ల్‌గా కనకమేడల రవీంద్ర కుమార్ నియామకం పట్ల ప్రముఖ న్యాయవాది పుప్పాల ప్రసాద్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి. వి. ఫణికుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మచిలీపట్నంలో పాత్రికేయులతో మాట్లా డుతూ కనకమేడల రవీంద్ర కుమార్ సుదీర్ఘకాలంగా న్యాయవాద వృత్తిలో ఉంటూ, తెలుగు వ్యక్తి సుప్రీంకోర్టులో ఇంతటి కీలక బాధ్యత దక్కడం హర్షణీయమన్నారు. తొలుత ఉమ్మడి కృష్ణా జిల్లాలో న్యాయవాద వృత్తిని ప్రారంభించిన కనక మేడల రవీంద్ర కుమార్‌కు ఈ పదవి వరించడం ఉమ్మడి కృష్ణాజిల్లా అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

మట్లాడుతున్న పుప్పాల ప్రసాద్, ఫణి కుమార్

యువజనోత్సవాల్లో కెయు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -మచిలీపట్నం రూరల్ : చెన్నై హిందూస్థాన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల యువజనోత్సవాల్లో కృష్ణా విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రతిభ కనబరిచి మూడవ రన్నరప్‌గా నిలిచారని కెయు అధికారులు తెలిపారు. నెల 19 వ తేదీ నుండి 23 తేదీ వరకు దక్షిణ భారత స్థాయిలో జరిగిన యువజనోత్స వాల్లో నృత్య పోటీల్లో ప్రథమ స్థానం సాధించడమే కాకు ండా పదమూడు రకాల అంశాల్లో పలు బహుమతులు సాధించి సత్తా చాటారన్నారు. క్లాసికల్ వోకల్ సోలోలో ద్వితీయ బహుమతి, క్లాసికల్ పర్క్యూషన్ లో నాల్గవ స్థానం, క్లాసికల్ నాన్ పిర్క్యూషన్ లో ద్వితీయ స్థానం, లైట్ వోకల్ సోలోలో మూడవ బహుమతి, ఇండియన్ గ్రూప్ సాంగ్ విభాగం లో మూడవ స్థానం సాధించా రన్నారు. ఫోక్ ఆర్కెస్ట్రాలో నాల్గవ స్థానం, క్రియేటివ్ కోరియోగ్రఫీలో నాల్గవ స్థానం, ఫోక్ డాన్స్ లో ప్రథమ స్థానం, వన్ యాక్ట్ ప్లే లో నాల్గవ స్థానం, స్కిట్ లో నాల్గవ స్థానం, మిమిక్రీ లో ఐదవ స్థానంలో, రంగోలి లో నాల్గోవ స్థానం సాధించడమే కాకుండా ఓవర్ ఆల్ డాన్స్ కేటగిరీలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. విజేతలకు ఉపకులపతి ఆచార్య కె. రాంజీ, రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష లు అభినందనలు తెలిపారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

డిజిటల్ సాంకేతికతతో వినియోగదారులకు సత్వర న్యాయం : జెసి

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : డిజిటల్ సాంకేతికతను వినియోగదారుల న్యాయ పరిష్కార ప్రక్రియలో సమర్ధవంతంగా వినియోగించుకుంటే ఫిర్యాదులకు వేగంగా న్యాయం అందుతుం దని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చిలకలపూడి పాండురంగ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం సదస్సు నిర్వహించారు. తొలుత డిజిటల్ న్యాయ పాలనతో సమర్ధ, సత్వర పరిష్కారం ప్రచార వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ సాంకేతికతతో వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం సులభతరం అవుతుందని, ఆన్‌లైన్ వేదికల ద్వారా న్యాయం వేగంగా అందుబాటులోకి వస్తుందన్నారు. సమర్ధ వంతమైన, వేగవంతమైన డిజిటల్ జస్టిస్ అంశంపై అవగాహన కల్పించారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, మోసాల నుంచి ఎలా రక్షించుకోవాలనే అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ జి. మోహన్ బాబు, డివైఈఓ శేఖర్ సింగ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ సైకం భాస్కరరావు, మెంబర్ వేము కోటేశ్వరరావు, సిపిఎం మున్సిపల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో 'కొమ్మారెడ్డి' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-బంటుమిల్లి : ఈనెల 22వ తేదీన 'సాంకేతికత ద్వారా వినియోగదారులకు సమర్థవంతమైన, సత్వర న్యాయం' అనే అంశంపై తెలుగు, ఇంగ్లీష్ భాషలలో మచిలీపట్నంలోని సిపియం హైస్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో తమ విద్యార్థి ప్రత్తి మహీధర్ (8 వ తరగతి) ప్రతిభ చాటాడని కొమ్మారెడ్డి స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ తెలిపారు. ఇంగ్లీష్ మాధ్యమ విభాగంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు రెండిటిలోనూ మండల ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని అన్నారు. బుధ వారం మచిలీపట్నం హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో జెసి నవీన్ విద్యార్థికి ఐదు వేల రూపాయల నగదు బహుమతి, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విద్యార్థిని కొమ్మారెడ్డి స్కూల్ సెక్రెటరీ, కరెస్పా ండెంట్ కె. యస్. వి. జి. శోభ , కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య, ఉపాధ్యాయులు అభినందించారు.

రబీ సీజన్‌కు యూరియా కొరత రానివ్వం

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ పద్మావతి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయాలు జరిపితే శాఖాప ˇరంగా చర్యలు తీసుకుం టామని జిల్లా వ్యవసా యాధికారి ఎన్ పద్మావతి హెచ్చరిం చారు. బుధ వారం మచిలీపట్నం మండలంలోని కొన్ని ఎరువుల దూకణాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ క కృష్ణాజిల్లాలో ఇప్పటి వరకు ఎటువంటి ఎరువుల కొరత లేదని, అవసరమైన యూరియా దిగుమతులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 6200 మెట్రిక్ టన్నుల యూరియా కో ఆపరేటివ్ సొసైటీలలో, ఆర్ఎస్‌కెలలో మార్క్ ఫెడ్ గోదాములలో, రిటైల్ / హెూల్ సేల్, కంపెనీ గోదాములలో రైతాంగానికి అందుబాటులో ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో మచిలీపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం రామ్ కుమార్ పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న పద్మావతి

65 వాహనాలు సీజ్

ప్రజాశక్తి-మైలవరం : మండలంలోని పుల్లూరులో మైలవరం సర్కిల్ సీఐ దాడిచంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ దాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ నంబర్లు, రికార్డులు, సైలెన్సర్లు లేని 65 వాహనాలను సీజ్ చేశామన్నారు. ఇటీవల నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న వాహనాలను సీసీ పుటేజ్ ద్వారా గుర్తించి ఆ వాహనాలను కూడా సీజ్ చేసి కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. వాహనాలకు సంబంధించి రికార్డులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం, జి కొండూరు, రెడ్డిగూడెం, ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మునిసిపాలిటీ 22 వ వార్డ్ లో రూ.14 లక్షల సిఆర్ డిఎ నిధులతో నిర్మించే సిసి రోడ్డుకు కొండపల్లి పురపాలక చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ కొండపల్లి అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, కొన్ని వార్డుల్లో పనులు ప్రారంభించామని తెలిపారు. మిగిలిన వార్డుల్లో కూడా పర్యటించి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రధానంగా మునిసిపాలిటీ పరిధిలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొండపల్లి ఖిల్లా మరియు బొమ్మల కాలనీని ఎక్స్పీరియన్స్ సెంటర్‌ను పర్యాటకంగా అభివృద్ధికి ఇప్పటికే చర్యలు చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమం లో 22 వ వార్డ్ కౌన్సిలర్ వల్లూరి జమాయి దేవ కుమారి, మాతంగి రమేష్, జనార్ధన్ స్వామి దాసు, నల్లమోతు సుందరం, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభ గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-గంపలగూడెం: విశాఖపట్నంలో జరగనున్న అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అగ్నిపర్తి వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు గంపలగూడెం గాంధీ నందు తాపీ మేస్త్రీలతోనూ, తోట మూలలో ఆటో వర్కర్లతో కలసి గోడపత్రికలను ఆవిష్కరించారు. వైజాగ్ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మహాసభలకు ఈ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున ముఠా కార్మికులు, ఆటో కార్మికులు, ఆశా వర్కర్లు, అంగనవాడి వర్కర్లు, స్కీం వర్కర్లు, తదితర అన్ని రకాల ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బొలగాని వెంకటేశ్వరరావు, మండల నాయకులు మల్లవరపు కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ రైతు పేట యాక్సిస్ బ్యాంక్ ద్వారా యాక్సిస్ మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ క్లైమ్ రూ.50 లక్షల చెక్కును యాక్సిస్ బ్యాంకు క్లస్టర్ హెడ్ బి.హెచ్.వి.మురళీకృష్ణ, బ్యాంకు మేనేజర్ షేక్ అబ్దుల్ జమీర్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ సర్క్యులర్ హెడ్ కిరణ్ కుమార్, క్లస్టర్ మేనేజర్ ఐ.శ్రీనివాసరావు చేతుల మీదగా చేజర్ల రమేష్ కుటుంబానికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ నందిగామ పట్టణానికి చెందిన చేజర్ల రమేష్ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మరణించారని, సంవత్సరం క్రితం నందిగామ యాక్సిస్ బ్యాంకులో రూ.56 వేలతో సంవత్సరం ప్రీమియం యాక్సెస్ మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ చెల్లించారని, బుధవారం ఆ ఇన్సూరెన్స్‌ను ఆయన కుటుంబానికి ఒక భరోసాగా నిలిచింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ మ్యాక్స్ లైఫ్ రిలేషన్ షిప్ అసోసియేట్ జంగాల నాగరాజు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సికిల్ సెల్, తలసేమియాపై అవగాహన అవసరం

- చైతన్య నగర్ తండాలో వైద్య బృందం పర్యటన

ప్రజాశక్తి-ఎ.కొండూరు : కిడ్నీ వ్యాధులు అధికంగా ఉన్న ఎ.కొండూరు మండలంలో జన్యుపరమైన వ్యాధులైన సికిల్ సెల్ ఎనీమియా, తల సేమియా వ్యాధులు ఎక్కువగానే ఉన్నట్లు ప్రజా ఆరోగ్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ ప్రకాష్ అన్నారు. బుధవారం ప్రజా ఆరోగ్య వేదిక, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ కృష్ణా సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య బృందం మండలంలోని చీమలపాడు, కృష్ణారావు పాలెం, చైతన్య నగర్ తండా, ఎ.కొండూరు, పోలిశెట్టిపాడు తదితర గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల సేమియా, సికిల్‌సెల్ ఎనీమియా జన్యుపరమైన వ్యాధులని.. ఆ వ్యాధులను సకాలంలో గుర్తించి వైద్యాన్ని ప్రారంభిస్తే రోగుల జీవిత కాలాన్ని గణనీయంగా పెంచవచ్చని తెలిపారు. ఈ వ్యాధులపై అవగాహన కల్పించేందుకు, ప్రజా ఆరోగ్య వేదిక ఈ నెల 28న ఎ.కొండూరులోని ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మండల ప్రాంత ప్రజలు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని రక్త పరీక్షలు ఉచితంగా పొందాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్, డాక్టర్ వి. శ్రీదేవి తదితర వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, మాళావతు కుమార్ నాయక్ పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి : చిల్లకల్లు పాల శీతల కేంద్రం పరిధిలోని లిమంగొల్లు - ఎంపీ ఎంఎసిఎస్ సంఘంలో పాలు పోస్తున్న పాల ఉత్పత్తి దారులు పతకమూడి పకీరయ్య ఇటీవల మరణించగా.... కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రవేశ పెట్టిన "క్షీర బంధు" పథకం ద్వారా వచ్చిన రూ.50,000 చెక్కును చిల్లకల్లు క్లస్టర్ మేనేజర్ బి.నరేష్, సంఘం అధ్యక్షులు మన్నె నరేష్ చేతులు మీదుగా ఆయన భార్య సరోజినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మన్నె నారాయణ, సంఘం పాలకవర్గ సభ్యులు, రూట్ సూపర్ వైజర్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

రహదారి విస్తరించాలని వినతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన రహదారి విస్తరణపై చర్యలు తక్షణమే తీసుకోవాలి అని కోరుతూ బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ కలెక్టర్ డా.జి.లక్ష్మీశకు వినతిపత్రం అందచేశారు. పర్యాటక ప్రాంతంగా పేరుగాంచిన కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రధానంగా మెయిన్ రోడ్డు విస్తరణ చేయాలని గత 5 సంవత్సరాలకుపైగా అధికారులను, ప్రజాప్రతినిధులను కోరినప్పటికీ విస్తరణపై ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదని తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీగా ఏర్పడి చాలా కాలమైనా ఇప్పటి వరకు తగిన వసతులు ఏర్పాటు కాకపోవటం దురదృష్టకరమని పేర్కొన్నారు. వెంటనే కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన రహదారి విస్తరణపై చర్యలు తక్షణమే తీసుకోవాలి కోరారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే మెయిన్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజల ఆర్థిక భద్రతకు ఎల్ఐసి భరోసా

ప్రజాశక్తి - తిరువూరు : దేశ రక్షణకు సైనికులు ఎలా పనిచేస్తున్నారో ప్రజల అంతర్గత ఆర్థిక భద్రతకు ఎల్ఐసి భరోసా ఇస్తోందని భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) మచిలీపట్నం సీనియర్ డివిజనల్ మేనేజర్ గురిందపల్లి సుధాకర్ బాబు అన్నారు. తిరువూరు పిటి.కొత్తూరులోని పోస్టు బేసిక్ స్కూల్‌లో బుధవారం ఎల్ఐసి ఏజెంట్ల ఆత్మీయ సమావేశం ఎల్ఐసి తిరువూరు శాటిలైట్ కార్యాలయ మేనేజర్ రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ముందుగా తిరువూరు వచ్చిన సుధాకర్ బాబుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రహదారికి ఇరు వైపులా మొక్కలు నాటారు. అనంతరం ఆత్మీయ సమావేశంలో సుధాకర్ బాబు పాల్గొని తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తనకు విద్యాబుద్ధులు నేర్పిన మచ్చా వెంకటేశ్వరరావును సన్మానించారు. ప్రజలకు సేవలు అందించడంలో, దేశ అభివృద్ధిలో బీమా రంగంలోనే ఎల్ఐసి ప్రధాన భాగస్వామిగా ఉందన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వహించిన వ్యాపార పోటీల్లో గెలుపొందిన ఏజెంట్లను సుధాకర్ బాబు సత్కరించారు.

ఉపాధి హామీ పేరు మార్చొద్దు : సిపిఎం

ప్రజాశక్తి- నందిగామ : పనిహక్కును కాలరాసి, గాంధీ పేరును తొలగించి జీరాంజీ పేరుతో తెచ్చిన ఉపాధి కొత్త చట్టాన్ని రద్దు చేయాలని, 2005 చట్టాన్ని బలోపేతం చేసి అమలు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నందిగామ మండల అభివృద్ధి అధికారికి సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.కళ్యాణ్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులకే కాకుండా సన్న, చిన్న కారు రైతులకు అన్నం పెట్టి, వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, పేదలకు ఆత్మస్థైర్యాన్ని నింపిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎన్డీఏ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కె.గోపాల్, జి గోపి నాయక్, లాజర్,శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత ఖాతాలు సరిచూసుకోండి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: మూలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించి ఎన్టీఆర్ జిల్లా సహకార అధికారి విజయవాడ ఉత్తర్వుల ప్రకారం ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం ప్రకారం విచారణ అధికారిగా అసిస్టెంట్ రిజిస్టర్ కే ఊర్మిళను నియమించినట్టు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ సభ్యులు అందరూ తమకు సంఘంలో కల వ్యక్తిగత ఖాతాలు వివరాలు సరిచూసుకోడానికి డిసెంబర్ 26 నుంచి 31వ తేదీ వరకు సంఘం పని దినాల్లో, కార్యాలయ పని దినాలలో హాజరు కావాలని తెలిపారు. గడువు తేదీలోపు సంఘం వద్ద సమాచారం ఆధారంగా వారి ఖాతాల నిల్వలు ధ్రువీకరించడం జరుగుతుందని తెలియజేశారు.

ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్

ప్రజాశక్తి జగ్గయ్యపేట: మండలంలోని బూధవాడ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కరువు పనికి సంబంధించి ఈ నెల 17 నుంచి 23వ తేదీ వరకు తనిఖీలు నిర్వహించారు. 2024 మార్చి 1వ తేదీ నుంచి 2025 ఫిబ్రవరి 30వ తేదీ వరకు జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా బూధవాడ గ్రామంలో జరిగిన పనులకు డిఆర్పి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సంవత్సర కాలంలో 74 లక్షల రూపాయల పనులు జరిగాయని, వీటిలో పనులు జరగకుండానే సుమారుగా 5 లక్షల రూపాయలు వరకు విత్ డ్రా అయ్యాయని తెలిపారు. ఈ 5 లక్షల రూపాయల పనులకు సంబంధించి సరైన ఆధారాలు ఫీల్డ్ అసిస్టెంట్ చూపించలేదని డిఆర్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు మనీ, గ్రామ సెక్రెటరీ డి రంగారావు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

షాపుల నిర్వహణకు వేలం పాట

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో బుధవారం దేవదాయ ధర్మదాయ శాఖ నందిగామ డివిజన్ తనిఖీదారు జి.పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు తరుపున పి రాంప్రసాద్ సమక్షంలో కొబ్బరి కాయలు-కిరాణా సామాగ్రి అమ్ముకొను లైసెన్సునకు, హెూటల్ నడుపుకొనటకు, కూల్ డ్రింక్స్-పటములు-బొమ్మలు అమ్ముకొనుటకు లైసెన్సు పొందుటకు 2 సంవత్సరముల కాలపరిమితికి సంబంధించి దేవస్థాన ప్రాంగణంలో సీల్డు టెండరు-కం-బహిరంగ వేలం పాటలు, ఇ-టెండర్లు నిర్వహించారు. కూల్ డ్రింక్స్-పటములు-బొమ్మలు అమ్ముకొను హక్కు లైసెన్సునకు ముగ్గురు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనుటకు ముందుకు రాని కారణంగా వేలంపాట/టెండర్లు వాయిదా వేసినట్లు కార్యనిర్వహణ అధికారి సురేష్ బాబు తెలిపారు.

ప్రోత్సాహకాలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని పోచంపల్లి వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి పంట రుణాలను సకాలంలో చెల్లించిన రైతులకు కేడీసీసీ బ్యాంక్ ద్వారా ప్రభుత్వం అందించిన ప్రోత్సాహకాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు స్వల్పకాలిక పంట రుణాలపై ప్రభుత్వం అందించిన ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి వ్యవసాయ సంఘం అధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటి ముందు ధర్నా

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ధర్నాకు దిగిన సంఘటన పట్టణంలోని కాకానగర్‌లో బుధవారం ధర్నాకు దిగింది. సేకరించిన సమాచారం మేరకు కైకలూరుకు చెందిన వరలక్ష్మి, జగ్గయ్యపేటకు చెందిన బాలు సత్య దేవ్ అనే యువకుడు ఆరేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. గత కొంతకాలంగా యువకుడు మొహం చాటేయడంతో ప్రియుడి ఇంటి ముందు ధర్నాకు దిగింది. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరింది. విషయం తెలుసుకున్న పోలీసులు యువతతో మాట్లాడి పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లారు. బాలు సత్యదేవ్ గత రెండు సంవత్సరాల క్రితం కనబడటం లేదని యువకుడి తల్లిదండ్రులు తమకు ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదుపై తాము మిస్సింగ్ కేసు నమోదు చేశామని తెలిపారు.

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉపాధి హామీ చట్టం పేరు మార్చొద్దని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మార్పు చేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం తిరిగి అదే పేరుతో కొనసాగించాలని కోరుతూ బంటుమిల్లిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాగేశ్వరావుపేట గ్రామ పంచాయతీ సెక్రెటరీకి వినతి పత్రం బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగిశెట్టి కృష్ణ, ఐద్వా మండల కార్యదర్శి మాజేటి పద్మ వంగల రాజు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

'విద్యాలయ' విద్యార్థినికి నాట్య మంజరి పురస్కారం

ప్రజాశక్తి - గుడివాడ : నాట్య మంజరి పురస్కారం పొందిన విద్యాలయ విద్యార్థినిని బుధవారం పాఠశాల యాజమన్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు బొప్పన శాంతి, విజయభాస్కర్‌లు మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో జరిగిన కల్చరల్ ట్రస్ట్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఇన్స్టిట్యూట్ లో నిర్వహించిన అభినయ ఆరాధన - 2025 కార్యక్రమంలో అతి చిన్న వయస్సు లోనే నత్య కార్యక్రమంలో చిన్నారి అరికేపల్లి సుమనశ్రీ చేసిన ప్రదర్శనకు గాను నాట్య మంజరి అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లి దండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - గుడివాడ : అనాథ మృతదేహానికి అంత్యక్రియలు చేసి గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్ మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం స్థానిక సత్యనారాయణపురంలో మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె) మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఒంటరిగా జీవనం సాగిస్తున్న పిడపర్తి కోటేశ్వరమ్మ అనే వృద్ధమహిళ అనారోగ్యంతో చనిపోవడంతో ఆర్కే వారియర్స్‌కి సమాచారం తెలియజేయగా అంత్యక్రియలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి రవికిరణ్, నేతాజీ, గాదే చరణ్, లంక రాంబాబు, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

రీ సర్వే కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమానికి రైతులు సహకరించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. బుధవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రీ -సర్వే ప్రాజెక్టు ద్వారా మీ భూమి-మీ హక్కు నినాదంతో చేపట్టిన నాలుగో విడత రీ సర్వే కార్యక్రమం కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఇన్చార్జి తాసిల్దార్ అవనిగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో అవనిగడ్డ, మోదుమూడి, రెవెన్యూ గ్రామాల పరిధిలో రీ -సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సు, ర్యాలీ, మానవహారం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమ ంలో వీఆర్వోలు కళ్ళే పల్లి వేణు, పెండ్యాల చంద్రమోహన్, బచ్చు నాగవసంతి, సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగుల పింఛను అర్హతల పరిశీలన

ప్రజాశక్తి-మొవ్వ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల సారం వికలాంగుల స్థితిగతులను ఎంపిక చేసిన ప్రభుత్వ వైద్యశాలల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. వివిధ రకాల దివ్యాంగుల పెన్షన్లు తీసుకుంటున్న లబ్ధిదారులకు రెండు మూడు నెలల క్రితం వారికున్న లోపాలను వైద్య నిపుణులతో పరిశీలించడానికి నోటీసులు జారీ చేశారు. అయితే కొన్ని పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం ఆ చర్యలను తాత్కాలియంగా నిలిపివేసింది. తిరిగి వారి లోపాలను పరిశీలించి వినికిడి పర్సంటేజ్ నమోదు చేసి పింఛన్ పొందటానికి అర్హులా? అనర్హులా? నిర్ణయించాలని ఆదేశాలు జారీ చేయడంతో ప్రస్తుతం వికలాంగులకు తాజాగా నోటీసులు జారీ చేశారు. ఈనెల 26, 31వ తారీకులలో వీరికి జిల్లాలో కేటాయించిన ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యాధికారులు పరిశీలించ నున్నారు. దీనిలో భాగంగా మొవ్వమండలంలో 403 మంది వివిధ రకాల దివ్యాంగులు ఉన్నట్లు సమాచారం. గతంలో మంచానికే పరిమితమైన దీరెకాలిక రోగులను వైద్య నిపుణుల బృందాలు పరిశీలించారు. వారిని కూడా తిరిగి పునః పరిశీలన చేయడానికి ప్రభుత్వం ఆదేశించడంతో వైద్యాలయాలకు తీసుకురమ్మని సచివాలయ సిబ్బంది ద్వారా ఆదేశాలు జారీ చేసినట్లు తాజా సమాచారం.

క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రపంచంలో ప్రేమ శాంతి ప్రబోధించిన కరుణామయుడు ఏసుప్రభువు అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కీర్తించారు. బుధవారం రాత్రి నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లల చేత కేక్ కట్ చేయించి వారికి తినిపించారు. అనంతరం వారు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యేసుప్రభువు అంటేనే గుర్తుకొచ్చేది స్వచ్ఛమైన ప్రేమ అన్నారు. మన బంధువులు స్నేహి తులు ఎవరితోనైనా విభేదించి ఉంటే క్రిస్మస్ రోజున వారందరితో ప్రేమగా మెర్రీ క్రిస్మస్ అని పలకరించి కలగలుపుకోవాలని అప్పుడే నిజమైన క్రిస్మస్‌కు విలువ ఉంటుందన్నారు. సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ మాట్లా డుతూ క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ చాలా ముఖ్యమైన పండుగ అన్నారు. క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓకే చంద్రశేఖరరావు, కెఆర్ఆర్‌సి ఎస్డిసి శ్రీదేవి, కలెక్టరేట్ ఏవో రాధిక, పర్యవేక్షకులు నెల్సన్, బేగ్, అబ్దుల్ జబ్బార్, కలెక్టరేట్ సిబ్బంది, పాల్గొన్నారు.

మంత్రి, కలెక్టర్లు క్రిస్మస్ శుభాకాంక్షలు : క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర, జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ, కృష్ణా జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు .ప్రపంచానికి ప్రేమ, కరుణ, శాంతి, సౌభ్రాతృత్వం ప్రబోధించిన ఏసుప్రభువు అందరికీ ఆదర్శప్రాయం అని మంత్రి పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను అందరూ సోదర భావంతో కలిసిమెలిసి సంతోషంగా జరుపుకోవాలన్నారు ఆకాంక్షించారు.**ప్రజాశక్తి-విజయవాడ:** ఏసుక్రీస్తు త్యాగం అందరికీ ఆదర్శనీయమని, క్రిస్మస్ పండుగను ప్రతిఒక్కరూ ఆనందోత్సవాలతో ఆనందంగా జరుపుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - గుడివాడ : కృష్ణా కళింగ సాధికార కమిటీ అధ్యక్షులు సింగవరపు ప్రభాకరరావు జన్మదిన వేడుకలు గుడివాడ మమతా వృశ్రమంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని నిరాశ్రయుల మధ్య కేక్ కట్ చేసి భోజనం పళ్ళు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వ రరావు, ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, వివేకానంద సేవాసమితి అధ్యక్షులు రామారావు, ఉమా మహేశ్వరరావు, ఈశ్వరరావు, దిలీప్ పాల్గొన్నారు.

సిఐటియు మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-పామర్రు (పెదపారుపూడి) : విశాఖ పట్నంలో ఈనెల 31వ తేదీనుంచి జరిగే సిఐటియు 18 అఖిల భారత మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ పెదపారు పూడి మండలం ఆశా,మిడ్ డే మీల్స్, స్కూల్ ఆయాల సంఘం, గ్రామ పంచాయతీ నాయకులు బుధవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఓ గంగాధర్, పద్మశ్రీ, విజయ కుమారి, శిరీష, అబ్రహం పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు అఖిల భారత మహాసభల పోస్టర్‌ను సంఘ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రేపాని కొండ, బొంతు వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు ఎం ఝాన్సీ, వై కోటేశ్వరరావు, పి రజిని, ఎస్ సమరం, బొండాడ శేఖర్, ఎస్‌కె వసీర్, ఎం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడి మండలంలో...

మల్లవోలులో తాగునీటి సౌకర్యం ఏర్పాటు

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం మల్ల వోలు గ్రామంలో నివసిస్తున్న ఎస్టీ వర్గాలకు చెందిన పలు కుటుంబాలు తాగునీటి సౌకర్యం లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించిన విజయవాడకు చెందిన నల్లగోల దుర్గాప్ర సాద్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. ఈ సమస్య పరిష్కరించేందుకు ఆయన సొంత ఖర్చు సుమారు రూ.30,000లు వెచ్చించి తాగునీటి పైపు లైన్‌తో పాటు టాప్‌ను ఏర్పాటు చేయించారు. ఈ తాగునీటి సౌకర్యాన్ని తన నాయనమ్మ దుర్గ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్ మాట్లాడుతూ ప్రభుత్వాలతో పాటు సమాజంలోని బాధ్యత గల వ్యక్తులు కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలన్నారు.

రేపు అన్నదానం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కోనేరు సెంటర్లో వేలాదిమందికి అన్న సమారాధన ఏర్పాటు చేస్తున్నట్లు ఉమ్మడి ఆంధ్ర వంగవీటి రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు రాయగిరి శ్రీరామ్ మోహన్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం మచిలీపట్నం ఎన్జీవో కాలనీ వంగవీటి రాధ రంగా మిత్రమండలి కార్యాలయంలో పత్రికలతో మాట్లాడారు. పేదలకు సేవ చేయడం ద్వారా రంగా ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. వాడ వాడలో ఉన్న రంగా విగ్రహా లకు ఘనంగా పూలమాలలతో నివాళులర్పించడంతోపాటు అన్నదానం చేయడం ద్వారా పేదల పక్షపాతి స్వర్గీయ రంగా వర్ధంతిని సేవాభావంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మిత్రమ ండలి కార్యవర్గ సభ్యులు లంకెశెట్టి నీరజ మాట్లాడారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కంకిపాడు : కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజలకు మౌలిక సదు పాయాలు కల్పిస్తు న్నట్లు ఎంఎల్ఎ బోడె ప్రసాద్ అన్నారు. బుధ వారం తాడిగడప మున్సిపాలిటీ పోరంకి పరిధిలో ప్రియకంపెనీ నుండి ద్వారకా వరకు 98 లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణా అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో కెకెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఇటివల సామర్లకోటలో విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ నిర్వహించిన 4వ ఇన్విటేషన్ జాతీయస్థాయి ఓపెన్ కరాటే పోటీలలో డాక్టర్ కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచారని స్కూల్ ప్రిన్సి పల్ ఎం.సత్యారామ్, పి.లక్ష్మీప్రసాద్, కె.జ్యోతి, ప్రశాంతిలు తెలిపారు. బుధవారం స్థానిక బైపాస్ రోడ్డులోని గౌతమ్ స్కూల్‌లో విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా॥కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచి బహుమతులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ వెంకటేశ్వరరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక రంగం అభివృద్ధికి కృషి

- కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ : స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తికి అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధికి కూడా సమష్టిగా కృషి చేయాల్సిన అవసరముందని, టూరిజంలో వినూత్న నమూనాలను ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పర్యాటక కౌన్సిల్ (డీటీసీ) సమావేశం జరిగింది. పర్యాటక శాఖ అధికారులతో పాటు ట్రావెల్స్, బోటింగ్ అసోసియేషన్ల ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో కొండపల్లి ఎక్స్‌పీరియన్స్ సెంటర్, హోమ్‌స్టేలు, పర్యాటక ఈవెంట్లు, ట్యాక్సీ యాప్ తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు తీసుకున్న నిర్ణయాల సత్వర అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగ సుస్థిర అభివృద్ధికి, స్థానిక ప్రజలకు ప్రత్యక్షంగా ఆర్థిక ఫలాలు అందించడంలో హోమ్‌స్టేలు కీలకపాత్ర పోషిస్తాయని.. వీటిపై ఔత్సాహికులకు అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. పర్యాటక సేవలు, ప్రత్యేక ప్యాకేజీలకు సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉన్న ట్యాక్సీ యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ప్రతి ఆటో, ట్యాక్సీలోనూ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, ప్యాకేజీలకు సంబంధించిన బ్రోచర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొండపల్లి ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని.. హౌస్ బోట్, హెలీ టూరిజం తదితరాలపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని సూచించారు. జనవరి 8 నుంచి మూడు రోజులపాటు జరగనున్న ఆవకాయ్ సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవాన్ని విజయవంతం చేసేందుకు టూరిజం అధికారులు సమష్టిగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ ఆర్‌డీ వైవీ ప్రసన్నలక్ష్మి, ఎన్‌టీఆర్ జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఏపీటీడీసీ ఈఈ ఎం.శ్రీనివాసరావు, బీఐటీసీ ఈడీ జి.ఉమామహేశ్వరరావు, డా. తరుణ్ కాకాని (అమరావతి బోటింగ్ క్లబ్), వాటర్ ఫ్లీట్ జీఎం నాంచారి, డీఆర్‌డీఏ, మెప్మా తదితర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

విజయవాడ : "సునీత ఈవెంట్స్" (సాంస్కృతిక సంస్థ) సీజన్– 3 'ఫ్రెండ్స్ సర్కిల్ సంగీత విభావరి' బుధవారం రాత్రి గాంధీనగర్ ఆశీష్ స్టూడియోస్ లో ఆహ్లాదకరంగా జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, గాయని పసుపులేటి సునీత నిర్వహణలో రాయరాజు, రాజేష్, లక్ష్మణ్ నాయక్, సుమలత, కె.రాజ్యం, వెంకట్, శర్మ (వ్యాఖ్యాత), వేణుగోవింద్, ఎం.శ్యాంప్రసాద్, సింగంపల్లి రమణ, దుర్గమ్మనాయుడు, శ్రీనివాస్ తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు పాడిన వివిధ సినిమా పాటలు ప్రేక్షకుల్ని అలరించాయి. కె.డేవిడ్ రాజు పర్యవేక్షణలో.. సూర్య కళాసంస్థల ఆశీస్సులతో.. సూర్య సమకూర్చిన ట్రాక్స్ తో– కార్యక్రమం విజయవంతంగా సాగింది.

ఫోక్ డ్యాన్స్‌లో సిద్ధార్థకు ప్రథమ బహుమతి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈ నెల 19 నుంచి 23 వరకు చెన్నైలోని హిందుస్థాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన 39వ అంతర విశ్వ విద్యాలయాల సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్ పోటీల్లో ఫోక్ డ్యాన్స్ (జానపద నృత్యం) విభాగంలో కృష్ణా విశ్వవిద్యాలయం పక్షాన పాల్గొన్న విజయవాడ పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించి జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపల్ డా. మేకా రమేశ్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల అభినందనలు తెలిపారు. బెస్ట్ క్యారెక్టర్ బహుమతి తమ కళాశాల విద్యార్థిని ఉష గెలుచుకుందని తెలిపారు. ఈ పోటీల్లో కళాశాల మూడో రన్నరప్‌గా నిలిచిందన్నారు. మొత్తం 12 అంశాల్లో కళాశాల విద్యార్థులు వివిధ బహుమతులు గెలుచుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. చెన్నై నుంచి విజయవాడకు చేరుకున్న జానపద నృత్య బృందం బుధవారం ఉదయం కళాశాల ఆవరణలో సమావేశమైంది. ఈ సాంస్కృతిక బృందానికి నేతృత్వం వహించిన కల్చరల్ కమిటీ సమన్వయకర్తలు డా. ప్రసాదరావు, శివరంజని తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి, లక్షద్వీప్‌ల పరిధిలో సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్ విజేతలకు జాతీయ సాంస్కృతికోత్సవంలో అవకాశం కల్పిస్తారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : లిటిల్ బ్రెయిన్స్ పాఠశాలలో విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం బుధవారం జరిగింది.. ఈ కార్యక్రమంలో జి. ప్రియదర్శిని, అసిస్టెంట్ మోటార్ ఇన్‌స్పెక్టర్ , ఎస్.కె. త్రిమూర్తులు, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ (రోడ్డు భద్రత) గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ ఫణి ప్రసాద్ , ప్రిన్సిపాల్ సుధ ప్రవీణ ముక్తేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వాడకం వంటి భద్రతా చర్యలు ప్రాణాలను కాపాడుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం జి. ప్రియదర్శిని, ఎస్.కె. త్రిమూర్తులు, ట్రాఫిక్ సిగ్నల్స్, పాదచారుల భద్రత, రోడ్డు దాటే విధానం, వాహనాల వినియోగంలో జాగ్రత్తలు వంటి అంశాలపై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్స్‌పాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధిగా రేగళ్ల లక్ష్మణ్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : తెలుగుదేశం పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి సారించిన పార్టీ అధిష్టానం, తాజాగా 40 మంది సభ్యులతో కూడిన విజయవాడ పార్లమెంట్ పార్టీ కమిటీలను ప్రకటించింది. ఈ కమిటీలో పశ్చిమ నుంచి 39 డివిజన్ టిడిపి మాజీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి రేగళ్ల లక్ష్మణరావుని అధికార ప్రతినిధి గా నియమిస్తూ బుధవారం ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా రేగళ్ల లక్ష్మణరావు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి అధికార ప్రతినిధి పదవి కేటాయించినందుకు పార్టీ బలోపేతం కోసం చిత్తశుద్ధితో శ్రమిస్తానాన్ని పేర్కొన్నారు.

ఫ్లిప్‌కార్ట్ ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్వదేశీ ఇ–కామర్స్ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్, తమ 2025 పండుగ సీజన్‌కు ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఎస్.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్ ద్వారా శక్తిని పొందిన బిగ్ బిలియన్ డేస్ రికార్డు వాల్యూమ్‌లను ఫుల్ ఫిల్ చేసిందని తెలిపారు. తక్షణ డెలివరీలను సాధ్యం చేసిందని, దాని ప్రాంతీయ కార్యకలాపాలను గణనీయంగా విస్తరించిందని పేర్కొన్నారు. దాదాపు 4 లక్షలకు పైగా సీజనల్ ఉద్యోగ అవకాశాలు సృష్టించబడ్డాయని, ఒకే రోజు, మరుసటి రోజు డెలివరీలలో 44 శాతం వృద్ధి సాధించినట్లు తెలిపారు.

సంక్షేమ పథకాలు పటిష్టంగా అమలు : మంత్రి కొల్లు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేసున్నామని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ మరియు గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డుకు బుధవారం విచ్చేసిన ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశామన్నారు. పోలవరం, ఎయిర్పోర్ట్, రాజధాని నిర్మాణం అభివృద్ధి చేయటంతోపాటు నీటిపారుదల ప్రాజెక్టులను సైతం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నమన్నారు. రాష్ట్రంలో లబ్ధిదారులకు ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశ పెట్టామని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి ఆలోచనలతో మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో అభివద్ధికి చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం, స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, మార్కెట్ యాడ్ చైర్మన్ మల్లెల సీతమ్మ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ: ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ నూతన కమిటీ వివరాలను పార్టీ నాయకత్వం బుధవారం ప్రకటించింది. నూతన కమిటీలో పశ్చిమం నుంచి టీడీపీ 48వ డివిజన్ సీనియర్ నాయకులు పేరా బత్తుల వెంకటేశ్వరరావు అలియాస్ రమణ ను ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులయ్యారు. టిడిపి బలోపేతం కోసం చిత్తశుద్ధితో కషి చేస్తానని పేరాబత్తుల రమణ సందర్భంగా పేర్కొన్నారు.

పురమిత్ర యాప్‌పై అవగాహన కల్పించండి

- వివిఎంసి కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజల సమస్యలను తీర్చేందుకు రూపొందించిన ప్రత్యేక యాప్– "పురమిత్ర" ద్వారా ఇంటి వద్దనే ఉంటూ ప్రజలు తమ సమస్యను అధికారులకు తెలియ చేయవచ్చని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పురమిత్ర యాప్ పై ప్రజలందరికీ తెలియజేయాలని, వారికి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల సమస్యలను ఇంటి వద్దనే ఉంటూ యాప్ ద్వారా అధికారులకు తెలియజేయవచ్చని, అధికారులు వెంటనే స్పందించి ఆ సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని ప్రజలకు విస్త తమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్ ని అందుబాటులోకి తెచ్చిందని, నగర ప్రజలు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని, పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్ సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురపాలక సేవలు పొందవచ్చున్నారు. సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫొటోలను కూడా అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. వీది దీపాలు, చెత్త పేరుకుపోవడం, రెవెన్యూ, పట్టణ (ప్రణాళిక, ఇంజినీరింగ్ అంశాలపై ఫిర్యాదులు, సేవల కోసం దరఖాస్తు, వాటి పరిష్కార స్తితిని తెలుసుకోవానికి ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. ఫిర్యాదులు, సేవల పరిష్కారానికి నిర్దేశిత గడువు ఉంటుందన్నారు. ఆస్తి పన్ను నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, (డ్రైనేజి చార్జీలు, ఆస్తి పన్ను మ్యూటేషన్ ఫీజు, షాప్ లీజులు, అగ్రిమెంట్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్ లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుండే చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే వారం నుండి వార్డ్ సచివాలయాల వారిగా ప్రజలకు యాప్ డౌన్లోడ్, వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

ఎరువుల అమ్మకాల్లో నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఎరువుల అమ్మకాల్లో దుకాణాదారులు తప్పని సరిగా నిబంధనలు పాటించాలని తిరువూరు మండల వ్యవసాయాధి కారి పీ పద్మ స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో ఏవో ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులకు ఎరువుల విక్రయంలో నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు పరిశీలించిన ఏవో రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని సూచించారు. ప్రతి రైతుకు ఫారం–ఎంలో బిల్లు ఇవ్వాలని, రైతులు యూరియా కొరత వస్తుందని ముందస్తుగా కొనుగోలు చేస్తున్నందున పంటకు అవసరమైన ఎరువులు మాత్రమే కొనుగోలుచేసే విధంగా డీలర్లు అవగాహన కలిగించాలని కోరారు. మండలంలో 398 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, పీఏసీఎస్ లలో కూడా ఎరువులు నిల్వ చేస్తామని పద్మ తెలిపారు.

ఘంటసాల స్వర మాధుర్యం అజరామరం

విజయవాడ : పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు స్వర మాధుర్యం అజరామరం.. సకల కాలాలు సర్వ హృదయాలను రంజింపజేస్తుంది.. ఆయన గానం ద్వారా చిరంజీవిగా వెలుగొందుతున్నారు అని ప్రముఖ సాహితీ ఆధ్యాత్మికవేత్త, అడ్వకేట్ వేముల హజరతయ్య గుప్తా నివాళులర్పించారు. ఘంటసాల సంగీత కళా సమితి, యవనిక, వి.కె.మీడియా, శ్రీలలితా కళా స్రవంతి సంయుక్త ఆధ్వర్యంలో ఘంటసాల 103వ జయంతి "స్వర సమీరం" పేరుతో బుధవారం రాత్రి గాంధీనగర్ వి.హెచ్.గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గుప్తా ప్రసంగించారు. ఈ సందర్భంగా పప్పు సదాశివశాస్త్రి, దుర్గాసౌజన్యలకు ఘంటసాల పేరుతో అవార్డులందజేశారు. కార్యక్రమంలో ఉమాబలరాం, మీనాకుమారి, రఘురామ శర్మ, స్వర్ణ, రత్నకుమారి, వాణి తదితరులు కూడా పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న లావణ్య, కళ్యాణి, లలిత, సావెల్, పద్మలతలకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఘంటసాల సంగీత కళాసమితి ప్రధాన కార్యదర్శి పి.వి.ఎస్.ఎన్.శర్మ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఘంటసాల పాటల పోటీ ఉదయం కౌతా పూర్ణానంద కళావేదికపై జరిగింది. మహిళా విభాగంలో నడకుదురు ఝాన్సీ, సీహెచ్.సమత, సుగుణ వరసగా మొదటి మూడు స్థానాలు దక్కించుకున్నారు.

అంతర్ జిల్లాల క్రికెట్ విజేతగా గుంటూరు బాలికలు

విజయవాడ రూరల్ : ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్నలలోని గ్రీన్ హిల్స్ మైదానంలో బుధవారం ముగిసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎస్‌జిఎఫ్‌ఏపి) అండర్–17 బాలికల అంతర్ జిల్లాల క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో గుంటూరు జిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో చిత్తూరు జిల్లా రెండో స్థానంలో, కర్నూలు జిల్లా మూడో స్థానంలో నిలిచాయి. ఎస్‌జిఎఫ్‌ఏపి, స్కూల్ గేమ్స్ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మూడు రోజుల ఛాంపియన్‌షిప్‌కు నున్నలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆతిథ్యం ఇచ్చింది. ఈ టోర్నమెంట్‌ను లీగ్–కమ్–నాకౌట్ పద్ధతిలో నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ (విజిటిఎన్) కార్యదర్శి, కరస్పాండెంట్ నారెడ్ల సత్యనారాయణ రెడ్డి ట్రోఫీలు మరియు పతకాలను అందజేశారు.